

8వ పేజీలో...


# అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 24, జనవరి 2025 16 పేజీలు

# నత్తనడకన.. అపార్ నమోదు




2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)** విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరిచే దిశగా ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు తప్పనిసరి చేసిన ప్రభుత్వం తిరిగి అపార్ ఐడి కార్డుల నమోదు ప్రక్రియను ప్రారంభించింది. విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని అపార్ ఐడి కార్డులో పొందుపరచనున్నారు. 2005లో ఆధార్ కార్డులను అప్పటికేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బ్యాంకు ఖాతా మొదలుకొని ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఆధార్ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆధార్ కార్డుకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. విదేశాలకు వెళ్లేందుకు వీసా కావాలన్నా పొందేందుకు ఆధార్ కార్డు చూయించక తప్పలేదు. ఈ క్రమంలో ఆధార్ పై తప్పులు ఉంటే ఎంతోమంది మీసేవ కేంద్రాల వద్దకు వెళ్లి సరి చేయించుకున్నారు. జన్మించిన తేదీ, పేర్లు, అడ్రస్సు తప్పులు గా ఉంటే మీ సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డు పై సరి చేయించారు. ప్రస్తుతం అపార్ ఐడి కార్డుల నమోదు ప్రక్రియను ప్రారంభించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అపార్ ఐడి కార్డుల నమోదు కొనసాగుతుంది.

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నమోదు అంతంత మాత్రంగానే కొనసాగుతుందని చెప్పక తప్పదు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు కేవలం 15 నుంచి 20 శాతం మేరకు అపార్ నమోదు జరిగినట్లు సమాచారం. దీంతో అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేస్తూ యుద్ధ ప్రాతిపదికపై అపార్ నమోదు చేయించాలని ఆదేశిస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. నూతన విద్యా విధానంలో భాగంగా దేశవ్యాప్తంగా నర్సరీ చదువుతున్న విద్యార్థుల నుండి ఇంటర్ విద్యార్థుల వరకు అపార్ ఐడీలను అందజేసేందుకు 2020లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు సంబంధించి పూర్తి వివరాలు ఇందులో ఉంటాయి. విద్యార్థుల తల్లిదండ్రుల అనుమతి తీసుకొని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు ధ్రువీకరిస్తూ సంతకం కూడా చేయాలి. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కార్డు నెంబర్లు కేంద్ర రాష్ట్ర విద్యాశాఖల వెబ్సైట్లో

**కొనసాగుతున్న విద్యార్థుల వివరాల సేకరణ**

- తల్లిదండ్రుల అనుమతితో నమోదు
- సమగ్ర సమాచారాన్ని పొందుపరుస్తున్న వైనం
- నమోదు తర్వాత మార్పులకు అవకాశం లేదు
- ప్రక్రియ వేగవంతం చేయాలంటున్న అధికారులు

# నిరీక్షణ.. ఇంకెన్నాళ్లో!

**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రజల మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం ఏర్పాటు చేసిన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు శిలాఫలకాలకే పరిమితమై గ్రామాల్లో వెక్కిరిస్తున్నాయి. నేతలు మారుతున్నా... శిలాఫలకాల దశలు, దిశలు మాత్రం మారడం లేదు. ఏండ్లు గడిచిపోతున్నా.. గుండాల మండలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు శిలాఫలకాలకే పరిమితమవుతున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



- శిలాఫలాలకే పరిమితమైన అభివృద్ధి పనులు
- కోట్లాది రూపాయల పనులు

గత 17 యేండ్ల క్రితం దివంగత నేత మాజీ ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల అభ్యున్నతిలో భాగంగా గుండాల మండల కేంద్రంలో కళ్యాణమండపం, నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. యేండ్లు గడిచిపోతున్నా ప్రభుత్వ కార్యాలయాలకు ఎదుటనే ఉత్సవ విగ్రహాల్లా శిలాఫలకాలు దర్శనం ఇస్తుండడం గమనార్హం. మండల పరిధిలోని దళితుల సంక్షేమ అభ్యున్నతి లో భాగంగా జూన్ 29, 2019న షెడ్యూల్ కులాల సామూహిక భవన నిర్మాణానికి అప్పటి జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఐదేండ్లు గడిచిపోతున్నా సదరు భవన నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోకపోవడమే కాకుండా శిలాఫలకాలకే పరిమితం అయ్యాయి. ఇదిలా ఉండగా ... మండలంలో

2 లో..

# రైతన్నలు, నేతన్నలు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వలిగొండ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరు



2వ పేజీలో...

# కాలయముడిలా క్రాస్‌రోడ్లు



2వ పేజీలో...

హుజుర్‌నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త :

- నెల రోజుల్లో 20 రోడ్డు ప్రమాదాలు
- ప్రమాదాలకు నిలయంగా కోదాడు - మిర్యాలగూడ జాతీయ రహదారి
- స్పీడ్ బ్రేకర్లు లేవు.... ప్రమాద హెచ్చరిక బోర్డులు లేవు...
- ప్రజల ప్రాణాలతో చెలగాటమా....? అధికారుల నిర్లక్ష్యమా...?
- నెత్తురోడుతున్న జాతీయ రహదారి

# నత్త నడకన అపార్ నమోదు

(మొదటి పేజీ తరువాయి..)

నమోదు చేస్తారు. ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు మారినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రస్తుతము విద్యార్థులు చదువుతున్న పాఠశాల నుండి మరో పాఠశాలకు వెళ్లడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అపార్ తో అలాంటి సమస్యలు ఉండవని భావిస్తున్నారు. విద్యార్థులు ఆయా పాఠశాలలో, కళాశాలలో ఉపకార వేతనాలను పొందుతారు. ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు మారుతూ ఉంటారు. ఉద్యోగాల భర్తీ సమయంలో విదేశాలకు వెళ్లిన అపార్ కార్డు ఆధారంగా సమాచారం తెలుసుకోవచ్చు. ప్రస్తుతము అపార్ నమోదు కొనసాగుతున్నప్పటికీ పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్నప్పటికీ అనుకున్న సమయానికి పూర్తి కావడం లేదు. పాఠశాలలో విద్యార్థులు చేరిన సమయంలో విద్యార్థుల వివరాలు ఆధార్ కార్డు లోనివి ఒకే విధంగా ఉంటేనే అపార్ నంబరు వస్తుంది. లేనిపక్షంలో వెబ్సైట్లో నమోదు కావడం లేదు. దీంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం పాఠశాలల్లో సమాచారాన్ని వివరాలను మార్చటానికి అవకాశం లేదు. వివరాలను మార్చుకునేందుకు మీసేవ కేంద్రాల చుట్టూ విద్యార్థులు తల్లిదండ్రులు తిరుగుతున్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. ఒక్కసారి అపార్లో వివరాలు నమోదు అవుతే తిరిగి మార్చుకునే అవకాశం ఉండదు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జూనియర్ కళాశాలలో నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. నత్త నడకన అపార్ నమోదు జరుగుతుంది. పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్న కారణంగా నమోదులో జాప్ చేయడం జరుగుతుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పాలు పోనీ పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలో 1,314 పాఠశాలల్లో 1,45,000 మంది విద్యార్థులు ఉన్నారు. ఇప్పటివరకు 15 నుంచి 20 మేరకే నమోదు జరిగింది. ఆయా మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు 23 మండలాల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అపార్ నమోదు కొనసాగుతుంది. నల్గొండ జిల్లాలో 844 గ్రామాల్లో 31 మండలాల్లో అపార్ నమోదు జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామాల్లో 17 మండలాల్లో ప్రక్రియ కొనసాగుతుంది. మండల విద్యాశాఖ అధికారులు, ఎం ఆర్ సి సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ అపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఆధార్ కార్డులో ఉన్న వివరాలు అపారులో నమోదు చేసేటప్పుడు ఇబ్బందులు తలెత్తడంతో జాప్యం జరుగుతుందని ఉపాధ్యా యులు అంటున్నారు. అపార్ నమోదు విద్యార్థు లకు ఎంతగానో ఉపయోగపడనున్నందున అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నమోదు విజయవంతానికి కృషి చేస్తున్నారు.

# నిరీక్షణలు ఇంకెన్నాళ్ళో ...!

(మొదటి పేజీ తరువాయి..)


తుర్కలాషాపురం నుంచి వయా బంజరబావి మీదుగా బండకొత్తపల్లి వెళ్ళే దారి మధ్యలో గల బక్కేరువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రూ.3.5కోట్ల నిధులతో అక్టోబర్ 05, 2023న శంకుస్థాపనలు చేశారు. సుమారుగా 18 నెలలు గడిచిపోతున్నా సదరు పనులు సైతం ప్రారంభానికి నోచుకోకపోవడమే కాకుండా శిలాఫలకాలకే పరిమితమవుతున్న తీరుపట్ల స్థానికులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఏ కొద్దిపాటి వర్షం నీళ్ళు వచ్చినా వాగుదాటలేని పరిస్థితి దాపురించడంతో సుమారుగా 200ల రైతు కుటుంబాలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలువ దాటాల్సిన దుస్థితి నెలకొన్నా బ్రిడ్జి నిర్మాణం పనులు అడుగులు ముందుకు పడడం లేదు. అరకొర సౌకర్యాల నడుమ ఇరుకు గదుల్లో పరిపాలన వ్యవస్థ కొనసాగుతున్నా గుండాల, నూనెగూడెం, మరిపడగ గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీల నిర్మాణాలకు లక్షలాది రూపాయలు మంజూరు అయ్యి శంకుస్థాపనలు చేసినా యేండ్లు గడిచిపోతున్నా శిలాఫలకాలకే పరిమితం అయ్యాయి. అక్టోబర్ 05,2023న గ్రామపంచాయతీ నిర్మాణాలకు మంజూరైన నిధులను మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శంకుస్థాపనలు చేసి యేండ్లు గడుస్తున్నా వాటిని ప్రారంభించడానికి సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదన్న విమర్శలు బలంగా వినిస్తున్నాయి. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం ఎన్నో యేండ్ల కింద నిర్మించి ఉండడంతో ఎప్పుడు కూలి ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని తీవ్రభయాందోళన వ్యక్తం అవుతున్నా లక్షల రూపాయలతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు శంకుస్థాపనలకే పరిమితం అవుతున్న తీరుపట్ల స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల మౌళిక సదుపాయాల నిమిత్తం మంజూరైన లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అధిగమించేందుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రైతన్నలు, నేతన్నలు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది

వలిగొండ జనవరి 23 ప్రభాతవార్త

ఇబ్బందుల్లో ఉన్న రైతన్నలు, నేతన్నలు బాగుంటే కష్టాల్లో ఉన్న తెలంగాణ బాగుపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం వలిగొండ మండల మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి హాజర య్యారు. ముందుగా స్థానిక బస్టాండ్ నుండి దేవిశ్రీ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వారికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ వలిగొ ండ, రామన్నపేట మార్కెట్ కమిటీ అభివృద్ధికి సభాముఖంగా రెండు కోట్ల రూపాయలు మం జూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. భువనగిరి, నకరేకల్ రెండు నియోజకవర్గాలకు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి నిరంతరం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నాకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ 7 లక్షల కోట్ల రూపాయల అప్పులకు వడ్డీ చెల్లించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని, సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చి 11 కోట్ల రూపాయలు బోనస్ గా అందించిన ఏకైక రాష్ట్రం దేశంలోనే తెలంగాణ రాష్ట్రమని అన్నారు. నేను తినే బియ్యాన్ని రాష్ట్ర ప్రజలందరికీ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుదారులకు రేషన్ ద్వారా సన్నబియ్యం అందించాలని దృఢ నిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఎన్నికల హామీలు కాకుండా అదనంగా జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు నాలుగు కొత్త పథకాలు ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు. నేతన్నల బకాయిలు చెల్లించేందుకు 980 కోట్లు జమ చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలో రైతులు ఆయిల్ పామ్ సాగు చేసి ఆర్థికంగా బలపడాలని సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తం.కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో రోడ్లు,సాగునీరు కాలువలకు అధిక ప్రాన్యతనిచ్చి అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వమని, ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నాడని అన్నారు. అధికారం కోల్పోయిన పార్టీ నాయకులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించకుండా పనికిమాలిన దీక్షలు చేస్తూ అడ్డుపడుతున్నారని, గ్రామసభల్లో చిల్లర చేష్టలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం లో సాగునీటి కోసం 500 కోట్లు మంజూరి అయ్యా యని, భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా ఇప్పించడానికి, వలిగొండ మండలం సంగం గ్రామం మూసి పై బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలు నిధులు మంజూరు చేశారని అన్నారు. మూసి ప్రక్షాళన కోసం స్వయంగా ముఖ్యమంత్రి సంగం గ్రామం లో శ్రీకారం చుట్టడం జరిగింది. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా నని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా బుక్య నాయక్, వైస్ చైర్మన్ తిరిగిరెడ్డి. మల్లారెడ్డి, పాలకమండలి సభ్యులు, డి సీసీ ఉపాధ్య క్షులు వాకిటి అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయ ఎకులు

# కాల యుముడిలా.....క్రాస్‌రోడ్లు

హుజుర్‌నగర్ (గరిడేపల్లి), జనవరి 23 ప్రభాతవార్త :

రోడ్డు బాగుంది....ఇంకేముంది...వాహనాల వేగం పెరిగింది..దీంతో ప్రమాదాలు కూడా పెరిగాయి...ప్రమాదం జరగటం....వాహన చోదకులు కాళ్లు,చేతులు విరగొట్టుకోవడం...వెంటనే 108 వాహనం...కుయ్...కుయ్..అంటు రావడం క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడం...బాధిత కుటుంబాలు లబోదిబోమని విలపించడం...సంఘటన స్థలానికి వచ్చి పోలీసులు కేసులు నమోదు చేసుకోవడం..పత్రికా విలేకరులు వచ్చి వార్తలు రాయడం....ప్రమాదం జరిగిన కొద్దిసేపు అక్కడకి వచ్చిన జనం...ఇంత రోడ్డు వేశారు..స్పీడు బ్రేకర్లు వేయాలి....వేగం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి ఎవరు పట్టించుకోరు అంటు కొంతమంది ఘాటు విమర్శలు...మరికొంతమంది నిట్టూర్పులు...విడుస్తూ వెళ్లిపోతారు.....మరిచిపోతారు...అంతే....మళ్లీ పాత కథే..యదారాజ...తదా ప్రజా..అన్న సామెతలా ఉంటుంది....ఇది రోజు జాతీయ రహదారులపై జరుగుతున్న తంతు....నిన్న ఎవరికో ప్రమాదం జరిగింది....నేడు...రేపో...మనకు కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైతే....దీనిని ఎవరు నివారించాలి...ఎలా నియంత్రించాలి....ఆర్అండ్‌బి హైవే అధికారులా....పోలీసులా...ప్రజలా....రహదారుల వెంట వైన్స్‌లు పెడతారు...వాటి వెంట పర్మిట్ రూంలకు అనుమతులిస్తారు...దీంతో పాటు రోడ్ల వెంట బెల్టు దుకాణాలు...కూతవేటు దూరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు...కేసులు ఇలా అన్ని బాగానే ఉన్నాయనిపిస్తుంది....కాని ప్రమాదాలు ఆగటం లేదు....ప్రజల ఊపిరి క్షణాల్లో గాల్లో తేలిపోతున్నాయి..అనేక మంది వికలాంగులగా మారి కుటుంబాలు బారంగా మారిపోతున్నాయి..ప్రమాదాలు జరగకుండా కట్టడి చేసే మార్గాలే లేవా....? లేకపోతే చర్యలు చేపట్టాల్సిన శాఖలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయా... అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయా...అనే విషయంపై ప్రజలు బహిరంగగానే విమర్శిస్తున్నారు..మొత్తానికి పరిస్థితులు ఎలా ఉన్నామిర్యాలగూడ - కోదాడు జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది... ప్రధానంగా క్రాస్‌రోడ్ల వద్ద అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి...కాలయముడిలా....క్రాస్‌రోడ్లు తయారయ్యాయి...మెరుగైన రవాణకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదారులు నేడు రక్తసిక్తమవుతున్నాయి...కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న రహదారులపై ఉన్న శ్రద్ధ నిర్మాణం అనంతరం రోడ్డు ప్రమాదాలు జరగకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఉండటం లేదన్నది వాస్తవం...అధికారుల పర్యవేక్షణ లోపం...కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరసి పరిస్థితులు రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయి....దీంతో ఈజాతీయ రహదారిపై ఎప్పుడు ఏం జరుగుతుందో...ఏం వినాల్సివస్తుందోనని ప్రజలు నిత్యం భయాందోళనలకు గురవుతున్నారు...ఒక్క గరిడేపల్లి మండలంలోనే కేవలం నెల రోజుల వ్యవధిలో 20 రోడ్డు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో చేతులు, కాళ్లు విరిగి చికిత్సపొందుతున్నారు...ఇక నాలుగు నెలల వ్యవధిలో ఈరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలలో నలుగురు మృతి చెందారు...మిర్యాలగూడ నుంచి హుజుర్‌నగర్ వరకు నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజుర్‌నగర్ మండలాలను కలుపుతు ఈరహదారి నిర్మాణం జరిగింది. వీటిలో గరిడేపల్లి మండలం ఈరహదారిపై అధికభాగం విస్తరించి ఉంది.ఈ రహదారి నిర్మాణం అనంతరం వాహనాల రద్దీ ఎక్కువ కావటమేకాక...వాహనాల వేగం కూడా పెరిగింది.మండల కేంద్రాలు, గ్రామాల శివారులలో కూడా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని కల్మల్‌చెర్వు క్రాస్‌రోడ్డు, పొనుగోడు క్రాస్‌రోడ్డు, అబ్బిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు,కీతవారిగూడెం చౌరస్తా, రాయినిగూడెంలోని చౌరస్తా, హుజుర్‌నగర్ మండలంలోని గోపాలపురం క్రాస్‌రోడ్డు వద్ద, రాయినిగూడెం వేమూలూరు వాగుపై వంతెన సమీపంలో, గరిడేపల్లి మండలం ఎల్‌బినగర్ గ్రామం, నేరేడుచర్ల మండలం రామగిరి, పట్టణంలోని చౌరస్తాల వద్ద అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా రోడ్డు నిర్మించే సమయంలో అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయం లోపంతో జరిగిన తప్పులు...నేరేడుచర్ల పట్టణంలో, మండల కేంద్రమైన గరిడేపల్లి లో రహదారి వెంట కొంతమంది చేసిన ఆక్రమణలు ప్రమాదాలకు కారణమవుతున్నాయనటంలో సందేహంలేదు....ఇటివల నేరేడుచర్ల పట్టణంలో చౌరస్తా వద్ద మూడు సార్లు వాహనాలు రోడ్డు వెంట ఉన్న చిరు వ్యాపారులపై దూసుకొచ్చిన సంఘటనలు, గరిడేపల్లిలో కల్మల్‌చెర్వు, అబ్బిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఇటివల జరుగుతున్న వరుస ప్రమాదాలు రహదారి పరిస్థితికి అద్దం పడుతున్నాయి.ఇలాంటి పరిస్థితి కళ్ల ముందే కనపడుతున్నా పట్టించుకునే వారేరి....? అడిగేవారేరి....? అన్న చందంగా పరిస్థితి తయారైంది...నేరేడుచర్ల పట్టణంలో, గరిడేపల్లి కల్మల్‌చెర్వు క్రాస్‌రోడ్డు వద్ద అసలే కుదించుకుని పోయిన రోడ్డు దీంతో పాటు దుకాణాల ముందు నిలిపివేస్తున్న వాహనాలతో రోడ్డు మరింత ఇరుకుగా మారి మరింత ప్రమాదకరంగా ఈప్రాంతం తయారైంది. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు, పోలీసులు స్పందించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈరెండు శాఖల అధికారులు సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబాలు, ప్రజలు కోరుతున్నారు.

# క్రీడలతో మానసిక ప్రశాంతత

మండల విద్యాధికారి



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:** క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం కలుగుతుందని అనుమల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, క్రీడారంగంలో రాణించడం వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని వాటిని క్రీడాకారులు ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు. అనంతరం విద్యార్థు లతో కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కత్తి కోటిరెడ్డి, మంద నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:*



అనుముల మండలం పగవానుకుంట తండా గ్రామానికి చెందిన బేగంపేట డీసీపీ మెగావాత్ వెంకటేశ్వర్లు కుమారుడు మెగావత్ చంద్ర తేజ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్ర తేజ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు, బివి రమణ రాజు, బనావాత్ బాబురావు నాయక్, దశరథ, తేరా అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హుల ఎంపిక:

మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:** ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామ దుర్గారెడ్డి, అనుముల మండల ఎంపీడీవో సుజాత అన్నారు. గురువారం హాలియా మున్సిపల్ లోని 3, 7, 11వ వార్డులలో, అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం, కొట్టాల, నాయుడుపాలెం, కొరివేనీగూడెం, హజారి గూడెం, పేరూరు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ అందజేస్తామని, ఇప్పటికే జాబితాలో పేర్లు రాని వారందరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వార్డు, గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో సభలలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఎడవల్లి నరేందర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, చింతల చంద్రరెడ్డి, పిల్లి ఆంజనేయులు, వర్ర వెంకట్ రెడ్డి, నకిరేకంటి సైదులు, రసీదు, శివాని, శ్రీశైలం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:*

ఏకల్ గ్రామోతిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హా లియాలోని ఐ వీడి నందు మహిళలకు ఉచిత టైలరింగ్, ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు రాయప్రోలు మురళీకృష్ణ శర్మ గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని త్వరలో టైలరింగ్ , కంప్యూటర్ 12వ బ్యాచ్ ప్రారంభమవుతుందన్నారు. ఆసక్తి గల వారు ఐ వి డి సెంటర్ అంగడి బజార్ , ఆకాంక్ష స్కూల్లో, 9966197772, 9866828780 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

భీమనపల్లి, ఘనిపల్లి గ్రామాలలోని ఉపాధి హామీ నర్సరీలను పరిశీలన

మండలంలోని నర్సరీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి,23 జనవరి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతాయని ఎవరు ఆందోళన చెందొద్దని జిల్లా డిఆర్డిఎ పిడి శేఖర్ రెడ్డి అన్నారు, గురువారం నాడు ఉమ్మడి పీఏ పల్లి మండలం లోని భీమన పల్లి గ్రామంలో కొనసాగుతున్న గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందుతాయని ఆయన తెలిపారు, జాబితాలో పేర్లు లేకుండా అర్హత కలిగిన వ్యక్తులు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, అనంతరం భీమనపల్లి, ఘనిపల్లి గ్రామ పంచాయతీలోని ఉపాధి హామీ నర్సరీ పనులను ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది, మండలంలోని గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న వన నర్సరీలో మొక్కలు పెంపకం పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ సముద్రాల సీనయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అలివేలు, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, పాల్గొన్నారు

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు: కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 23*



ప్రతీ పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ అన్నారు. గురువారం నందికొండ మున్సిపాలిటీలోని 3వ వార్డులో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన వార్డు సభల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కొత్త రేషన్ కార్డులు61, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అర్హుల జాబితా, పై ప్రజా అభిప్రాయ సేకరణను చేపట్టారు. నూతన ఇందిరమ్మ ఇండ్లుఅప్లికేషన్స్ 80 వచ్చాయని అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. అర్హులను ప్రజా సమక్షంలో ప్రజల చేత ఆమోదం చేయించి ప్రతీ పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వార్డు ప్రజలు ఎవ్వరూ ఆందో ళన చెందకూడదని ..ఇది నిరంతర ప్రక్రియ జాబితాలో రాని వారు తమ దరఖాస్తులనుఅధికారులకు అందజేయాలని సూచించారు. ఒక ప్రణాళిక బద్ధంగా అందరికీ న్యాయం జరుగుతుంది అని అన్నారు.. ఈ కార్య క్రమంలో నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ దండు శీను, అనిత, కళ్యాణి, అంగన్వాడి టీచర్ సుధా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

*కోదాడ టౌన్ 23 ప్రభాతవార్త*

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహిచారు. ఏ. తిరపతమ్మ సుధీర్ ఛైర్పర్సన్ గా డైరక్ట ర్లు గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయం శాఖ మ్యాతులు తుమ్మల నాగేశ్వరావు, సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఏం ఎల్ ఏ ఎన్ పద్మావతి, జిల్లా గ్రంధాలయం జిల్లా అధ్యక్షులు వంగవీటి రామారావు, కోదాడ మునిసిపాలిటీ ఛైర్మన్ ఎస్. ప్రమీల మాజీ ఏం ఎల్ ఏ చందాశ్రావు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చిలుకూరు 23 ప్రభాతవార్త..*



రోడ్డు వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జెర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మహమ్మద్ ఖాసిం సాహెబ్ టీవీఎస్ పై స్వగ్రామానికి వెళుతుండగా బేతవోలు రోడ్డు సమీపంలో హుజూర్నగర్ నుండి కోదాడ వైపు వస్తున్న ట్యాంకర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతున్ని నిమిత్తం కోదాడ ఆస్పటల్ కి తరలించి తరలించారు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు

## పలు దొంగతనాలలో నిందితుని అరెస్ట్

*కోదాడ, జనవరి 23, ప్రభాతవార్త:*

పట్టణంలోని ఖమ్మం శ్రీ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పట్టణ సీఐ రాము సిబ్బందితో కలసి అతడిని అదుపు లోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు నిందితుడిని విచారించగా తాను సుమారు నెల రోజుల వ్యవధిలో కోదాడ టౌన్, ఏలూరు రూరల్ , బొమ్మూరు పోలీసు స్టేషన్, తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో పలు దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇట్టి నిందితుడు కోదాడ పట్టణ పరిధిలోని గోల్డెన్ సిటి వెంచర్ నందు ఒక ఇంట్లో రూ. 20,000 నగదు దొంగిలించినాడు, ఇట్టి కేసు తాలూకు నగదు రూ. 17,780 ను ఇతడి వద్ద నుండి స్వాదీనం చేసుకోనైనది. అదే విధంగా గోదావరి జిల్లా లకి సంభందించి కేసులలో అతడి వద్ద నుండి సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు, సుమారు ఒక కిలో వెండి వస్తువులు, 10 రిస్ట్ వాచెస్ లను స్వాదీనం చేసుకోనైనది. ఇట్టి వ్యక్తిని ఈరోజు జ్యూడీషియల్ కస్టడీకి తరలించినట్లు జరిగినది. ఇట్టి నిందితుడిపై మధ్యప్రదేశ్ రాష్ట్రంనందు సుమారు 10 కి పైగా దొంగతనం కేసులు, ఒక రేప్ కేసు నమోదు అయి ఉన్నవి, ఇట్టి కేసులలో పలుమార్లు జైల్ కి వెళ్ళి వచ్చినాడని తెలిపారు. నిందితుడి అరెస్ట్ లో చాకచక్యం వహించిన రంజిత్ రెడ్డి , సిబ్బంది బాల్తు శ్రీనివాస్, సతీష్నాయుడు, యెల్లారెడ్డి లనుసీఐ అభినందించినారు.

# ప్రశాంతంగా ముగిసిన ప్రజాపాలన గ్రామసభ గ్రామ పంచాయతీ ఈఓ సరస్వతి

*కొండమల్లేపల్లి జనవరి 23 ప్రభాతవార్త :*



ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు గురువారం మండల కేంద్రంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ సరస్వతి అధ్యక్షతన ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఈ పథకాలను జనవరి 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుందని ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీసేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేశామన్నారు. వాటి ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం తెలిసిందన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలో వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓ సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను ఈఓ సరస్వతి గ్రామసభలో ప్రజల ముందు వెల్లడించారు. కొత్త అప్లికేషన్స్ రేషన్ కార్డ్స్ 41, ఆత్మీయ భరోసా32, ఇందిరమ్మ ఇండ్లు 54 అని అధికారికంగా ఆమె ప్రక టించారు. వారి వెంట స్పెషల్ ఆఫీసర్ జానకి రాములు, టెక్నికల్ అసి స్టెంట్ గోపాల్, ఎఫ్ ఎ సరస్వతి, రెవెన్యూ జూని యర్ అసిస్టెంట్ కవిత, గ్రామ ప్రజలు వివిధ పార్టీలనాయకులు పాల్గొన్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

పాస్ పోర్ట్ పోయినదిపాస్ పోర్ట్ పోయినది. దొరికినచో క్రింది అడ్రస్ కు ఆచూకీ తెలియజేయగలరు. ఒంటెద్దు భాస్కర్‌రెడ్డి S/o రాజారెడ్డి, H.No.3=10/33, గ్రామం సరంపేట, మండలం మర్రిగూడ, జిల్లా నల్లగొండ వాస్తవ్యులు. సరంపేట గ్రామం నుండి బస్సులో ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పాస్ పోర్ట్ పోయినది. పాస్ పోర్ట్ నంబర్ T 8357985 ఎవరికైనా దొరికిన వారు దయచేసి ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేసి అందజేయగలరు.

ఫోన్ నెంబర్ : 9701502727

మర్రిగూడ మండలం, నల్లగొండ జిల్లా.

# మూడోవ రోజు సైతం గంగదరగోళాల నడుమ సాగిన ప్రజాపాలన గ్రామసభలు

సంక్షేమ పథకాల జాబితాలపై అభ్యంతరాలు
అర్హుల పేర్లు లేవంటూ నిలదీతలు
కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వాగ్వాదం
మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారుల సూచన
దరఖాస్తుల కోసం జనం బారులు



**అనంతగిరి జనవరి 23 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టనున్న పథకాలను అర్హులందరికీ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక తాహసిల్దార్ హిమబిందు, ఎంపీడీఓ షేక్ సుష్మా అన్నారు. బుధవారం మండలం లోని పాల వరం,పాలవరం తండా, బొజ్జా గూడెం తండా, శాంతి నగర్ గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వ హించారు.ఈ సందర్భంగా బొజ్జగూడెం తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజా పాలనలో రసాభాసగా మారింది.ఆ గ్రామస్తులు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులలో తమ పేర్లు లేవని అధికారులను నిలదీశారు. గ్రామంలో అర్హులు ఉన్నప్పటికీ వారికి రేషన్ కార్డులు అనర్హులకు ఇస్తున్నారని గ్రామస్తులు ఆందోళన దిగారు.దీంతో అధికారులు స్పందించి అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అందిస్తా మని సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకుల మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు సర్ది చెప్పడంతో ఘర్షణ సద్దుమణిగింది.ఆయా గ్రామసభల్లో ఆ అధికార్లు మాట్లాడుతూ,ప్రభుత్వం సదుద్దేశంతో 4 కొత్త సంక్షేమ పథకాలను ఈ నెల 26 నుంచి అమలు చేయనుంద న్నారు. ఆ పథకాల ఎంపిక కొరకు గ్రామస భల్లో ప్రజల సమక్షంలో వివరాలు వెల్లడించి అభిప్రాయాలు సేకరించనున్నట్లు వారు చెప్పారు. రేషన్ కార్డుల ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా,ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు స్పెషల్ అధికారులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింప జేయాలి

*మునగాల జనవరి 23 ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి కోరారు. గురువారం నరసింహుల గూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో షరతులు లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందాలని అధికారు లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు రాలేదని రేషన్ కార్డుల కొరకు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారని అన్నారు. వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రైతు భరోసా వేస్తానని ఇవ్వకుండా జాప్యం చేయడం సరైనది కాదని వెంటనే రైతులకు రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి లేని వ్యవసాయ కార్మికులకు రూ 12000/ లు ఇవ్వాలని. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ కొండారెడ్డి, సోర్నపగు నరసయ్య, గ్రామ శాఖ కార్యదర్శి నందిపాటి శేఖర్, మారం వెంకట్ రెడ్డి, సీతారాములు, బొంత స్వరూప గురవయ్య, తదితరులు పాల్గొన్నారు

# అర్హులు ఆందోళన చెందవద్దు

*మునగాల జనవరి 23 ప్రభాతవార్త*



అర్హులు ఆందోళన చెందవద్దని మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు.గ్రామసభలో వారు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక కోసమే ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు జరిగే విధంగా చేసేందుకే గ్రామ గ్రామాన ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం పై తిరిగి సర్వే నిర్వహించి లబ్ధిదారులకు చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు ఈ సమావేశంలో తెలిపారు .గురువారం మండల పరిధిలోని బరాఖతు గూడెం, కలకోవ, నరసింహుల గూడెం, తాడువాయి, గణపవరం గ్రామాల్లో మూడో రోజు గ్రామసభలు నిర్వహించారు. అనంతరం దరఖాస్తు స్వీకరించడం జరిగింది.ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, నయాబ్ తాసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, ఏవో రాజు ఏపీవో శైలజ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు చేయించండి

**నడిగూడెం. జనవరి 23, ప్రభాతవార్త** 2025,26 విద్యా సంవత్సరానికి గాను సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు చేయించాలని ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి కోరారు. సమ భావనసంఘాల సభ్యులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. గ్రామాల్లో ప్రచారం చేపట్టి ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేలా సహకరించాలని మహిళా సంఘాల సభ్యులను ప్రిన్సిపాల్ కోరారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేశారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా మహిళా సంఘాల సభ్యులు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రామలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త** బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా ఆ పార్టీ మండల అధ్య క్షుడు బందారు వీరబాబు నాయకులు నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ఉవ్వెత్తున లేచిన అగ్ని కణం అని అన్నారు. అణువణువునా దేశభక్తిని నింపుకుని స్వేచ్ఛావాయువులకై చెలరేగిన చైతన్య పవనం సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. "ఆజాద్ హింద్ ఫౌజ్" ను స్థాపించి ఆంగ్లేయుల గుండెల్లో ఫిరంగులై ప్రేలిన విప్లవ వీర కిషోరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు రౌతు కళ్యాణ్, కేశ గాని పాపయ్య, నూక బొంగు గురవయ్య, బూత్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ వినోద్, దార్ల సతీష్, ఆనంద్, రామకృష్ణ శ్రీధర్ బిక్షమా రెడ్డి,నాగరాజు పాల్గొన్నారు.




# 25న బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

*మునగాల జనవరి 23 ప్రభాతవార్త*

ఈనెల 25 న బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొద్దుల చెరువు స్టేజి వద్ద గల రేణుక సహస్ర గార్డెన్స్ వెంచర్లో బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ హాజరవుతున్నారని అన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు . సింగిల్ విండో డైరెక్టర్లు. గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు.మండల యూత్ నాయకులు. గ్రామ యూత్ నాయకులు వివిధ హోదాలో ఉన్న ప్రతి ఒక్కరు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# కొత్త గోల్ తండా 3వఅంగన్వాడీ కేంద్రాన్ని క్లబ్ చేసిన అధికారులు



**అనంతగిరి జనవరి 23 ప్రభాత వార్త:** మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో గల మూడవ అంగన్వాడి కేంద్రాన్ని 1వ అంగన్వాడి కేంద్రానికి క్లబ్ చేసినట్లు సిడిపిఓ పారిజాత తెలిపారు.గురువారం ఆమె మాట్లాడుతూ మూడవ అంగన్వాడి కేంద్రానికి చెందిన టీచర్ విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహించడంతో పలుమార్లు షోకాజ్ నోటీసులు జారీ చేసమని, తదుపరి చర్యల నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారికి రిపోర్ట్ చేశామనీ అన్నారు.సదరు అంగన్వాడీ టీచర్ అప్స్కాండ్ లో ఉండడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా అదేవిధంగా ప్రీ స్కూల్ పిల్లలు ముగ్గురే ఉండడంతో ఒకటవ కేంద్రానికి క్లబ్ చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా పిల్లలకి పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం అందించాలని,పిల్లల సంఖ్యను అంగన్వాడీలో పెంచే విధంగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ, ప్రెసిడెంట్ ప్రైమరీ ప్రిన్సిపాల్ మోతీలాల్,స్థానిక మాజీ సర్పంచ్ బానోతు బాబు నాయక్,టీచర్ శ్రీదేవి,అంగన్వాడి టీచర్ గంగా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఇన్ టైంలో లోన్లు చెల్లించాలి.



**చిలుకూరు 23 ప్రభాతవార్త..** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కి జిల్లా సహకార సంఘ డియర్ మైకేల్ బోసు గురువారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘంలో లోన్లు తీసుకున్న ప్రతి రైతు ఈ టైంలో లోన్లు చెల్లించాలన్నారు అందువల్ల ఎటువంటి అపరాధ వడ్డీలు పడకుండా ఉంటాయని అన్నారు అనంతరం సంఘ చైర్మన్ అలస కాని జనార్ధన్ డిఆర్ ను శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నల్లగొండ సేల్ ఆఫీసర్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ సంఘ కార్యదర్శి లక్ష్మీనారాయణ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు

# గందరగోళంగా గ్రామసభలు

### తప్పులు జాబితా అని గరం

### తిరిగి దరఖాస్తులు చేసుకోవచ్చని అధికారుల సూచన

*వలిగొండ జనవరి 23 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలు 3వ రోజు గురువారం వలిగొండ, నాతాళ్ళగూడెం, జంగారెడ్డిపల్లి, లింగరాజు పల్లి, మొగిలి పాక, నర్సాపురం, రెడ్ల రేపాక, సుంకిశాల, వర్కట్ పల్లి, వెంకటాపురం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. వలిగొండ గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా రైతు భరోసా లబ్ధిదారుల జాబితా వినిపించగా అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష నాయకుల వాగ్వివాదంతో గ్రామసభ రచ్చరచ్చగా మారింది. కొన్ని గ్రామాల్లో వికలాంగ లబ్ధిదారుల పేర్లు కూడా రాకపోవడం గమనార్షమని ఆవేదన చెందారు. పోలీసులు శాంతించాలని ప్రజలకు సూచించిన ఆవేశంతో తిరుగుబాటు చేశారు.



పోలీసులు రంగంలోకి దిగి సభను తన ఆధీనం లోనికి తీసుకొని పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం సభ నిర్వహణ అధికారులు మాట్లాడుతూ పేర్లు రానివారు మరల దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి నిరుపేద లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు. అన్ని గ్రామసభల్లో ఆందోళన అధికారులు నిలదీతలు రచ్చ రచ్చగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగన్నాధ రావు చౌటుప్పల్ ఏసిపి పొట్టోళ్ల మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ పోలీసు సిబ్బంది వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

# నూనెగూడెం పెద్ద చెరువును గోదావరి జలాలతో నింపాలి

*గుండాల,జనవరి 23 ప్రభాతవార్త :*

నూనెగూడెం పెద్ద చెరువును గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నూనెగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను లేవనెత్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబుపేట రిజర్వాయర్ నుండి ప్రభుత్వం సాగునీరు విడుదల చేసి ఐదు నెలలు కావస్తున్నా నూనెగూడెం పెద్ద చెరువును నీటితో నింపలేక పోయారని, ప్రచార ఆర్భాటం తప్ప పనులలో ప్రగతి లేదని విమర్శించారు.నూనెగూడెం గుండాల గ్రామాల మధ్య ఉన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించి గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని,మూతబడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి తెరిపించాలని,రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ,మహిళా సమాఖ్య,అంగన్వాడి,బిసి కమ్యూనిటీ హాల్



మొదలైన భవన నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని సేకరించాలని డిమాండ్ చేశారు.78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా రవాణా,విద్యా,వైద్య సౌకర్యం లేని గ్రామాలు ఉండడం అత్యంత బాధాకరమన్నారు .అనంతరం గ్రామ ప్రజలతో సంతకాలు సేకరించి మండల తహశీల్దార్,గ్రామ స్పెషల్ ఆఫీసర్ జల కుమారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

# డప్పు ప్రదర్శనను విజయవంతం చేయాలి

*ఆత్మకూరు(ఎం) జనవరి 23 ప్రభాతవార్త:*

ఈ నెల 27 న నిర్వహించనున్న డబ్బు ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పియస్ సీనియర్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో ఎమ్మార్పిఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని,ఈ నెల 27 యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సన్నాహక ప్రదర్శన ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై జరుగబోతుందని ఈ ప్రదర్శన జయప్రదం కోసం గ్రామ గ్రామాన లక్ష డప్పులు వేల గొంతుల సభకు ప్రతి మాదిగ సంకకు డప్పేసుకొని తరలి రావాలనీ పిలుపు నిచ్చారు.లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని మాదిగల శక్తిని చూపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మండల కో ఆర్డినేటర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,మండల కన్వీనర్ పందుల భిక్షపతి




మాదిగ,సీనియర్ నాయకులు జీడీ ఎలెందర్ మాదిగ,గజ్జెల్లి శ్రీరాములు మాదిగ,గజ్జెల్లీ శంకర్ మాదిగ,గజ్జెల్లి పవన్ కుమార్ మాదిగ,గజ్జెల్లి మధు మాదిగ,గజ్జెల్లి మహేష్ మాదిగ,గజ్జెల్లి కిష్టయ్య మాదిగ,కుమార్ మాదిగ,గజ్జెల్లి చంద్రయ్య మాదిగ, యల్ యాదన్నా మాదిగ,మామిడి గోపాల్ మాదిగ,మల్లెపాక రాజు మాదిగ,పెద్ద కిష్టయ్య మాదిగ,ముత్యాలు మాదిగ,జి నగేష్ మాదిగ,గజ్జెల్లి పరమేష్ మాదిగ,గజ్జెల్లీ జానీ మాదిగ,గజ్జెల్లీ యాదగిరి మాదిగ,గజ్జెల్లీ స్వామి మాదిగ,చిన్న నర్సయ్య మాదిగ,గజ్జెల్లీ రాములు మాదిగ,గజ్జెల్లి ముత్తయ్య మాదిగ,నాగేంద్ర బాబు మాదిగ,నవీన్ మాదిగ, పందుల స్వామి మాదిగ,జీడీ యాదగిరి మాదిగ,గజ్జెల్లి చంద్రయ్య మాదిగ, జీడీ ముత్తయ్య మాదిగ, పందుల రవి మాదిగ,గజ్జెల్లి నర్సయ్య మాదిగ,పందుల జహంగీర్ మాదిగ,పందుల నర్సయ్య మాదిగ,మామిడి వినోద్ మాదిగ,గజ్జెల్లి హరిబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్ జనవరి 23 ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు వస్తాయి అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ నార్ల నర్సింగ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తాలు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ని దేశ ప్రజలు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని వారు చేసిన కృషిని దేశ ప్రజలు ఎప్పటికీ మరచిపోరని ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి బ్రిటిష్ వారినీ గడగడ లాడించిన మహనీయుడని, బోసి నవ్వులతో ఉద్యమాలు, పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించిన స్వాతంత్రములో సుభాష్ చంద్రబోస్ త్యాగం ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ మేంబర్ కోళ్ల బిక్షపతి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, పట్టణ ఉపాధ్యక్షులు యట వెంకట్, ఎదగాని సంతోష్, గోటి రాజేష్, మంగు నరసింహారావు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



# డ్రోన్ తో టీబీ శాంపిల్స్ చేరవేత

*అడ్డగూడూరు, జనవరి 23 ప్రభాత వార్త:*



గిరిజన, కొండ ప్రాంతాల్లో టీబీ నిర్మూలన, మందుల రవాణాపై డ్రోన్ వినియోగ సాధ్య అసాధ్య అధ్యయనంలో భాగంగా గురువారం మండలంలోని చౌళ్ళరామారం ఆరోగ్య ఉపకేంద్రం నుండి 12 మంది టీబీ వ్యాధి అనుమానితుల నుండి సేకరించి బ్లడ్ శాంపిల్స్ ను డ్రోన్ ద్వారా రామన్నపేట ఏరియా ఆసుపత్రికి చేరవేసినట్లు మండల వైద్యాధికారి భరత్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సు శారద, సూపర్వైజర్ సరోజన, ఎంఎల్ హెచ్ పి మోనిక, ఏఎన్ఎం లలిత ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా ,ఎడ్జెర్ల

*బొమ్మలరామారం జనవరి 23 ప్రభాతవార్త:*



బొమ్మలరామారం మండలం నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎడిజర్ల భూపాల్ ని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు జూపల్లి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఈటబోయిన బాలకృష్ణ, కోశాధికారి వడ్లకొండ అనిల్, సభ్యులు ఉప్పల జనార్దన్ రెడ్డి, గుదే బీరు మల్లయ్య, బేతాళ శ్రీనివాస్, కర్ణాకర్ గౌడ్, శ్రీహరి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం ) జనవరి 23 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆలు పెరగని పోరాట యోధుడు నేతాజీ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.యావత్ యువతకు వారు స్ఫూర్తి దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షా కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు,ఎలిమినేటి మురళీకృష్ణ,అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి ,జన్నాయికోడే నగేష్, యాస కవిత ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్ ,లోడి వెంకటయ్య, ఎలగందుల శ్రీనివాస్, లోడి శంకర్, పాశం అనంతరెడ్డి,మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, దొంతరబోయిన భాస్కర్ సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ బూడిద శేఖర్, తవిటి రాజు,ఎలగందుల మహేష్,ఆరే శ్రీకాంత్,చిత్తర్ల అనిల్, బత్తిని ప్రదీప్,మల్లం నవీన్, గుండెగాని కిరణ్,యాస మహేందర్ రెడ్డి, మాధ మచ్చగిరి, గడ్డం సతీష్,నాతి మల్లికార్జున్, గట్టు విశాల్, యాస మహేష్, గడ్డం హరీష్,మాధ నరేష్, పైళ్ల మహేష్, వనం పరమేష్, పైళ్ల మహేష్, ఎలిమినేటి అభినయ్,కందడి మధు,ఎలగందుల వినయ్, ఎలగందుల సాయి ,దిగోజు భరత్, ఎండీ అడ్డు తదితరులు పాల్గొన్నారు. న్ రెడ్డి, గుదే బీరు మల్లయ్య, బేతాళ శ్రీనివాస్, కర్ణాకర్ గౌడ్, శ్రీహరి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# బడి బయట పిల్లల గుర్తింపు సర్వే

..బడీడు పిల్లలు బడిలో చేర్పించాలి..

పనిలో పెడితే చట్టరీత్య చర్యలు ..

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు



**మునుగోడు జనవరి 23 ప్రభాతవార్త** న్యూస్ మునుగోడు మండలంలో వివిధ గ్రామాల్లో బడి బయట ఉండే పిల్లల గుర్తింపు కోసం విద్యాశాఖ ఆదేశాల మేరకు సీఆర్పీలు సర్వే నిర్వ హిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో 6 నుండి 14 సంవత్సరాలు, 15 నుండి 19 ఏళ్లలోపు వారు చదువు కోకపోవడానికి కారణాలను గుర్తిస్తూ సర్వే చేస్తున్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు 33 అంశాలతో కూడిన సర్వే పత్రాలను తీసుకొని సిఆర్పిలు, ఐఆర్పీలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఈనెల 10 నుంచి మొదలైన సర్వే ఈనెల 25 వరకు కొనసాగుతుంది. ఈ సర్వేలో సిఆర్పీలు బడీడు వయసు ఉండి బడిలో చేరని వారిని గుర్తించడం, పాఠశా లల్లో చేరి 30 రోజులు గైహాజరైనటువంటి వారిని గుర్తించి విద్యార్థు లకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి మళ్లీ పాఠశాలలో చేర్పించడం పై ప్రత్యేక దృష్టి సారించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు విద్యార్థి ఆధార్ సంఖ్య, చిరునామా, మాతృభాష చదువుకు దూరం కావడానికి గల కారణాలు సర్వే పత్రంలో నమోదు చేస్తున్నారు. సర్వే పత్రంలో అన్ని రకాల అంశాలను నమోదు చేస్తున్నారు. ఈ సర్వేలో ఇతర జిల్లాల నుంచి ఇతర రాష్ట్రల నుండి వలస వచ్చి కోళ్ల ఫారాలు, ఇటికబట్టీల, బొగ్గు బట్టీలు మరియు షాప్ లలో కూలీలుగా వచ్చే కుటుంబాలు ఎక్కువగా ఉండే చోట వారి పిల్లలను గుర్తించి వాటి యజమానులకు విద్యార్థి బడికి హాజరు అయ్యేలా కౌన్సిలింగ్ ఇస్తున్నారు . బడి బయట పిల్లలతో పాటుగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు కార్యచరణ సిద్ధం చేశారు. వ్యక్తిగతంగా పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు, కుటుంబ నేపథ్యం తదితర వివరాలను నివేదికలో పొందు పరచనున్నారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్ చదువులకు దూరంగా ఉన్న వారిని సర్వేలో గుర్తిస్తారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి వివిధ కోణాల్లో వివరాలు సేకరిస్తున్నారు. ఎవరైనా బడి ఈడు పిల్లలును పనిలో పెట్టుకున్నట్లు అయితే వారి పైన విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు ఉంటాయి. ప్రభుత్వం విద్యార్థు లకు అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, రవాణా భత్యం వంటి అంశాలు వివరిస్తున్నారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా చొల్లేడు 1, కొంపల్లి 4 ,చీకటి మామిడి 2, మునుగోడు 4,రత్తిపల్లి 3 మొత్తం 14 మంది బడిబయటి పిల్లలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు జీడిమడ్ల సైదులు, పందుల నర్సింహ, ఐతగోని సతీష్, చందపాక నాగరాజు, ఐఈఆర్పి ఇడెం ఇందిరా పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీల మాయలో పడకండి

,అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

..యువజన కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి



**మునుగోడు జనవరి 23 ప్రభాత వార్త** న్యూస్ ప్రతిపక్ష పార్టీ నాయకుల మోసపూరిత మాయలో పడకండి,అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రజా ప్రభుత్వా లక్ష్యం అని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది అన్నారు. అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. ఆరు గ్యారెంటీలతో ప్రజల కలలను సాకారం కాబోతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని,సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు మండల ఆఫీసులలో ఎల్లవేళలా స్వీకరించబడతాయని అది నిరంతర ప్రక్రియ తెలిపారు. కొంత మంది బీఆర్ఎస్ మరియు ఇతర ప్రతిపక్ష పార్టీ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గ్రామ సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారు. అటువంటి వారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గ మొత్తంలో ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు ఇవ్వలేదు కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదు అలాంటి మీరు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసము అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలి. అమాయక ప్రజలను రెచ్చగొట్టి గ్రామ సభలలో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టి పేద కుటుంబాలకు అన్యాయం చేసే దిశగా ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ కుట్ర చేస్తుంది. దయచేసి అన్ని గ్రామాల ప్రజలు ఇది గమనించి మీరు ఏ ఏ పథకాలకు అర్హులైనవారో ఆ పథకాలకు దరఖాస్తు చేసుకుని అర్హత పొందగలరు. గ్రామ సభలో ఎన్ని ఎజెండాలు ఉన్నాయో అధికారులు క్లుప్తంగా మీకు వివరిస్తారు. మీకున్న సందేహాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవచ్చానని అన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, జనవరి 23, ప్రభాతవార్త** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఐటిపాములలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే వీరేశ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నం దున ఆయా పథకాల క్రింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారుఎలాంటి ఆందోళన గురి కావలిసిన అవసరం లేదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తది పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల చొప్పున అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, కట్టంగూర్ యస్.ఐ. ఎం.రవీందర్, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మసాగర్, ఐటిపాముల మాజీ సర్పంచ్ బెజవాడ సరోజన సైదులు, మాజీ ఉపసర్పంచ్ ముత్యాల లింగం, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**డిండి, జనవరి 23, ప్రభాతవార్త** పార్టీలకతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలన్నీ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. గురువారం డిండి మండల పరిధిలోని బొల్లన పల్లి, డిండి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 పథకాల అమలు కోసం నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో మమేకం కావడానికి, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, వాస్తవ పరిస్థితులను గుర్తించడానికి ఇలాంటి గ్రామ సభలు ఉపయోగపడుతాయని అన్నారు. పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాల న్నదే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పథకాలకు లబ్దిదారుల ఎంపికలో రాజకీయాలకు తావులేదని, దశలవారీగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ఇస్తామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా ..12 వేలు అందజేస్తామన్నారు. సాగు యోగ్యమైన ప్రతి ఒక్క ఎకరానికి ఏడాదికీ 12,000 చొప్పున రైతు భరోసా జనవరి 26 వ తారీఖు నుండీ రైతుల ఖాతా లలో జమ చేయనున్నట్లు తెలిపారు.పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, దరఖాస్తు చేసుకున్నా పేరు రాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం డిండి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి నీటిని తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించి, 18కోట్ల 62లక్షల రూపాయలు మంజూరు చేసి జీవో నెం.11/2025 ను రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయుటకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నల్గొండ లీశి రఘువీర్ రెడ్డీ రైతన్నల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో ఎస్పీ వెంకన్న, తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, నాగర్జున రెడ్డి, రామ్ కిరణ్,వెంకట రమణా రెడ్డి, సుమిత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,లక్ప్తీ, రేఖ్య నాయక్, మేకల కాశన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీది సాయి, పోలం లక్ష్మణ్, మందుల పోషాల్, వావిళ్ళసలయ్య, భీముడు, రవి, బుషిపాక వెంకటయ్య అధికారులు పాల్గొన్నారు..

# స్టడీ మెటీరియల్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

*కట్టంగూర్, జనవరి 23, ప్రభాతవార్త*

స్టీడీ మెటీరియల్స్ ను సద్వినియోగం చేసుకుని గురుకుల ఎంట్రెన్స్ పరిక్షలో ప్రతిభ కనబరిచి సీటు సంపాదించాలని ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ వ్యవస్థాపక అద్యక్షుడు మేడి హరికృష్ణ విద్యార్థులకు సూచించారు. కట్టంగూర్ మండల కేంద్రంలోని మునుకుట్ల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుకుల ఎంట్రెన్స్ పరిక్షకు ధరఖస్తు చేసుకున్న 4వ తరగతి విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అద్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో స్టీడీ మెటీరీయల్స్ ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి గురుకులంలో సీటు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు వసంతకుమారి, ఏల్లాచారి లవకుమార్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందని, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజాపాలన ప్రత్యేకాధికారి అనితా రామచంద్రన్ పేర్కొన్నారు. గురువారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి అందించేందుకుగాను ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 26నుంచి ప్రారంభించే నాలుగు సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తామన్నారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింపజేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గ్రామ సభలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లను మాత్రమే చదివి వినిపిస్తున్నామని, గ్రామసభలలో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకుంటే, గ్రామపంచాయతీ,




ఎంపీడీవో కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకుంటే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను తప్పకుండా ఎంపిక చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఎవరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయలేదని, అపోహలకు గురికావొద్దని, ఆందోళన చెందొద్దని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపిక తుది జాబితా ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. జిల్లా ప్రభుత్వ పాలన యంత్రాంగానికి ప్రజలంతా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి శ్రవణ్, తహశీల్దార్ కృష్ణా నాయక్, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గౌతంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామ మాజీ సర్పంచులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి , మర్రి జలేంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మున్సిపల్ చైర్మన్

చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 9,10,11, 12వ వార్డులలో గ్రామ సభలు నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలీవేరు మోనిక శేఖర్, గోధుమ గడ్డ పద్మ జలంధర్ రెడ్డి, రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ నాయకులు ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, ఇబ్రహీం, జగన్ బిక్షం రెడ్డి, జిట్టా చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే

## ధన్యవాదాలు తెలిపిన ప్రజలు



**నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త** నియోజకవర్గంలో ఎక్కడ ప్రజలకు సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందిస్తారని మరోసారి నిరూపించారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం. మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ పంచాయితీ 9వ వార్డులో 10వ వార్డులో ప్రజలకు ప్రమాదకరంగా మారిన విరిగిన విద్యుత్ స్థభాలను మార్చాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్థానిక నాయకులు చెర్వుగట్టు మాజి ధర్మకర్త గడ్డం పశుపతి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, ఉగ్గపల్లి ఆంజనేయులు, మేడబోయిన అంజయ్య, పోరెడ్డి నర్సిరెడ్డి, యూత్ నాయకులు తండా సైదులు తదితరులు దగ్గరుండి పనులను పర్యవేక్షించి పూర్తి చేయించారు.తమ సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టినందుకు ఎమ్మెల్యే వేముల వీరేశంకు, సహకరించిన నాయకులకు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలి



**నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మాదకద్రవ్యాలకు వంటి ప్రమాదకరమైన అలవాట్లను దరిచేరకుండా చూడాలని విద్యార్థులకు వివరించారు నార్కోటిక్ డ్రగ్స్ డిపార్ట్మెంట్ హైదరాబాదు డిఎస్పి బిక్షపతి రావు, ఇన్స్పెక్టర్ సామ్య నాయక్ ,నార్కట్పల్లి ఎస్సై 2 డి నర్సిరెడ్డిలు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల , మహాత్మా జ్యోతిరావు పూలే కళాశాల లో విద్యార్థులకు మత్తు పదార్థాలు మారకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రం ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని దాదాపు 300 మంది విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు .కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు హిమజ , ప్రిన్సిపల్ మదనాచారి, లెక్చరర్లు, ఉపాధ్యాయులు,టీచర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త



అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు అందజేయాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆమె అన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్‌పి

నార్కట్‌పల్లి,జనవరి 23 ప్రభాతవార్త



శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవముల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని నల్లగొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి అన్నారు.గురువారం నార్కట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు , దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్ కుమార్‌ల ఆధ్వర్యంలో దేవాలయ పరిసర ప్రాంతాలు మరియు భక్తుల సౌకర్యార్థం వివిధ పార్కింగ్ ప్రదేశాలని సందర్శించారు.అవసరమైన చోట మార్పులు, చేర్పులు, సూచనలు అందించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి పోలీసు అధికారులు, దేవస్థానం సిబ్బంది శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను వాయిదా వేయాలి

నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త

2024-25 సంవత్సరానికి సంబంధించి ఎల్‌ఎల్‌బి 3 సం॥, 5సం॥ మొదటి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్స్ ప్రక్రియ ఆలస్యంగా పూర్తికావడంవల్ల తరగతులు ఆలస్యంగా ప్రారంభమయి సంవత్సర సిలబస్ పూర్తి కాని నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నెల 30వ తేదీ నుండి నిర్వహించనున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను ప్రస్తుతం వాయిదా వేసి కొంత సమయం ఇచ్చి పరీక్షలు నిర్వహించాలని కోరుతూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారికి వినతి పత్రాన్ని అందేశారు.

# పోరాట యోధుల ఆశయాలు సాధించాలి



**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త** భూమి కొరకు, భుక్తి కొరకు వెట్టి చాకిరీ విముక్తి కొరకు జరిగిన రైతాంగ సాయుధ పోరాటనికి నాంది పలికింది తెలంగాణ పోరాట ధ్రువతార కామ్రేడ్ గట్టు గోపాల కృష్ణయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోని గట్టు గోపాలకృష్ణ స్థూపం వద్ద గురువారం ఆయనకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేల మంది అమర వీరులు ప్రాణాలు అర్పించారు.10 లక్షల ఎకరాలు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కులాల, మతం, రంగు పూసి హిందూ ముస్లీం ల పొరటంగా చిత్రించే పనిని బిజెపి చేస్తుందన్న ఆయన అన్నారు. దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని బెల్లంకొండ సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోరుట్ల శ్రీనివాస్ ఎస్కె మస్తాన్ గ్రామ శాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్య షేక్ సర్దార్ హుస్సేన్ పుచ్చ అంజయ్య గార్లపాటి వెంకటరెడ్డి రణబోతు సతీష్ రెడ్డి చింతలపాటి వెంకన్న సమీర్ వంశి నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులు అర్పించిన నాయకులు



**నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యదర్శి ఎండి షబ్బీర్ అలీ మాతృమూర్తి గురువారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల పలువురు నాయకులు, వివిధ పార్టీల నాయకులు గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు.మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త



మున్సిపాలిటీ చెందిన వనపర్తి సావిత్రమ్మ అనారోగ్యం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సావిత్రమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి నిళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కూరల లింగస్వామి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, జీట్ట బోందయ్య, కందాటి రమేష్, జిట్టా శేఖర్, ఆగు అశోక్, చిత్రగంటి ప్రవీణ్, జోగు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు

రైతు సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం..
రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ...
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి
తుమ్మల నాగేశ్వరావు
రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి
నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





**కోదాడ, జనవరి 23 , ప్రభాతవార్త :** సబ్బంద వర్గాల సంక్షేమం తో పాటు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని, అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి లు అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్స వంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు తో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి కోసం సహచర మంత్రుల ద్వారా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.భవిష్యత్ లో గోదావరి జలాలను పాలేరు ద్వారా కోదాడ కి తర లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మని, గోదావరి జలాలను తరలించి కోదాడ, ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు కృషి అయినట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రజల వద్దకి పాలన తెచ్చి ప్రజల మధ్యనే లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించేందుకే ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, జాబితాలో పేరు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని మంత్రి తెలిపారు.వ్యవసాయం చేయు భూములకే రైతు భరోసా కింద సంవత్సరానికి ప్రతి ఎకరానికి 12000 అందిస్తామని తెలిపారు.కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తదుపరి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లు అందరికి శుభాకాంక్షలు తెలుపుతు రైతు సంక్షేమం కోసం మీరు అంత కృషి చేయాలని సూర్యాపేట, మిర్యాలగూడ, ఖమ్మం మార్కెట్ కమిటీ లను సందర్శించి ఎలా రైతుల సంక్షేమం కోసం పని చేస్తూ ఉన్నాయో తెలుసుకొని ఒక అవగాహన పెంచుకోవాలని తదుపరి కోదాడ మార్కెట్ పరిధిలో ఎలా రైతులు కోసం ఎలా పని చేయాలో నిర్ణయించుకొని వ్యవసాయ శాఖ మంత్రి సహాయం తో అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. వానకాలంలో 66.7 లక్షల ఎకరాలలో 155 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి లో దేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిలబడిందని తెలిపారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, కులగణన లో, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న కానీ, ఇంకా రేషన్ కార్డులు లేని వారు గ్రామ సభలోకానీ తర్వాత ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం లో గానీ దరఖాస్తు చేసుకున్నా పరిశీలించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి తెలిపారు.జనవరి 26 నుండి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు నిరంతరం ఇస్తామని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు.రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత అందరికి ఉపయోగపడేలా, సంతృప్తి గా తినేలా ప్రతి వ్యక్తికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని మంత్రి తెలిపారు. గత పది యేండ్లు గా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని డబులు బెడ్ రూమ్ పేరుతో కాలయాపన చేసి ఒక్కరికి కూడా ఇళ్ళు ఇవ్వలేదని ఇందిరమ్మ రాజ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి తెలిపారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో మొదటి సారిగా రైతు కూలీలకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకి 12000 ఆర్థిక సహాయం చేస్తమని అన్నారు. అవసరం ఉన్న ప్రతి చోట కాలువలు, లిఫ్ట్ లు నిర్మిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోదాడ తీసుకొచ్చి ఆర్ టి సి డిపో ని మోడల్ డిపో గా అభివృద్ధి చేయుటకు 18 కోట్లు మంజూరు చేపించినని మంత్రి తెలిపారు.ఇలా ప్రజా ప్రభుత్వం లో సంక్షేమం, అభివృద్ధి జోడేద్దులుగా పరుగులు తీస్తుందని మంత్రి అన్నారు. అంతకుముందు మార్కెటింగ్ అధికారులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, డైరెక్టర్ లచే ప్రమాణ స్వీకారం చేపించారు.చైర్మన్ తిరపతమ్మ మాట్లాడుతూ మాపై నమ్మకం తో బాధ్యత అప్పగించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ రైతులకి మెరుగైన సేవలు అందించి అంకితభావం తో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సి పల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేంద్ర శర్మ, మార్కెటింగ్ అధికారులు , కౌన్సి లర్లు ప్రజాప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుక్కకాటు ,పాముకాటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుక్క,పాము కాటుకు గురైన వారికి వెంటనే వైద్యం చేయాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 23** గురువారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రికి సంబంధించిన వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు .ఇటీవల కాలంలో కుక్కకాటు ,పాముకాట్లు ఎక్కువ అయ్యాయని, అలాంటివారికి తక్షణ వైద్యసేవలు అందించి ప్రాణాలు కాపాడాల్సి న బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల పై ఉందని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులను సిద్ధంగా ఉంచు కోవాలని చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల ద్వారా ప్రసవాల సంఖ్యను పెంచాలని ,మరీ ముఖ్యంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాత ,శిశు సంరక్షణ చర్యలు పకడ్బందీగా తీసు కోవాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. వైద్యులు, నర్సు లు సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరు కావాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు గైర్హాజరవ్వవద్దని, ఒకవేళ గైరు హాజరైనట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని సౌకర్యాలను తదితరులను పరిశీలించారు.

# డిండి ప్రాజెక్టుతో జిల్లా సస్యశ్యామలం

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**డిండి,జనవరి 23, ప్రభాతవార్త** నల్లగొండ జిల్లాలో కరువును శాశ్వతంగా పారద్రోలేందుకు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు 6,190 కోట్ల రూపాయల కేటాయించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, సాగునీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లా ప్రజల పక్షాన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీశైలం ఫోర్ షోర్ నుంచి ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి, సింగరాజుపల్లి, ఎర్రవల్లిగోకారం, గొట్టెముక్కుల, ఇర్విన్, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్లను నింపి వచ్చే మూడేండ్లలో నల్లగొండ జిల్లాలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తామని ఆయన ప్రకటించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి దశబ్ధాల సాగునీటి కరువును తరమేయడంతో పాటు, ఫ్లోరైడ్ తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నల్లగొండ జిల్లా ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చుతామని, నల్లగొండ జిల్లా నుంచి ఫ్లోరైడ్ ను శాశ్వతంగా తరమేస్తామని ఆయన చెప్పారు. ఇవ్వాల అధికారం పోయిందనే బాధలో కుటిల రాజకీయాల కోసం నల్లగొండ జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రతిపక్షాలు.. పదేండ్లుగా నల్లగొండ జిల్లా ప్రాజెక్టులను ఎందుకు పడావు పెట్టారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు నల్లగొండ ప్రజలను ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించినవారు, ఇక్కడి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకుండా.. అభివృద్ధికి ఆమడదూరం ఉంచిన నేతలంతా.. అధికారం పోవడంతో నల్లగొండ మీద పడ్డారని ఆయన ఎద్దేవా చేశారు. 70 శాతం పూర్తయిన ఎస్ఎల్ బి సి టన్నెల్ పనులను పదేండ్లలో ఎందుకు పూర్తి చేయలేదని ఆయన నిలదీశారు. మాది ప్రజల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వ మని.. దశబ్ద కాలంగా అభివృద్ధికి దూరంగా ఉన్న నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజాప్రభుత్వం రావడంలో కీలకపాత్ర పోషించిన నల్లగొండ ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన ప్రకటించారు.

# నెరవేరిన చిరకాల స్వప్నం

డిండి ఎత్తిపోతల పథకానికి రూ. 1800.60 కోట్లు నిధులు మంజూరు
విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ, జనవరి 23, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కట్టిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని మళ్లింపు కొరకు ప్రభుత్వం రూ. 1800.60 కోట్ల నిధులను మంజూరు చేయడంతో తన చిరకాల స్వప్నం నెరవేరిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పరిపాలన పరమైన అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దేవరకొండ నియోజకవర్గంతో పాటు మునుగోడు ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని, ఇందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అందుకు ఈ ప్రాంత రైతుల తరఫున సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ రాజ్యంలో డిండి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టినట్లు ఆనంద వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలువనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నా కల నిజం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు అంటూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు, లిఫ్టులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ నేతలు జిల్లాలోని ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని, ఎస్ఎల్ బిసి కూడా నిర్లక్ష్యానికి గురైందని మండిపడ్డారు. డిండి ఎత్తిపోతల పథకం ద్వారా నల్లగొండ జిల్లాలోని త్రాగు నీటితో పాటు, లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి వీలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ సమావేశంలో మున్సి పల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, సిరాజ్ ఖాన్, హనుమంతు వెంకటేష్ గౌడ్, నల్లగాసు జాను యాదవ్, పున్న వెంకటేశ్వర్లు, మార్పాకుల సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు,

# పాఠశాల ఆవరణలో చెత్త తొలగింపు



**కోదాడ టౌన్ జనవరి 23ప్రభాతవార్త** స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వున్నా చెత్త ను గురువారం మునిసిపాలిటీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తొలగిచారు. దీర్ఘాకాలం గా పాఠశాల ఆవరణలో చెత్త పేరుకు పోయి విద్యార్థుల తో పాటు వాకార్స్ ఇబ్బంది ఎద్దురుకుంటున్నారు. 13 వార్డు కౌన్సిలర్ లంకెలా రామ నిరంజనరెడ్డి మునిసిపలాటి సిబ్బంది సహకారం తో చెత్త ను తొలగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందుతాయి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*రామన్నపేట, జనవరి 23 (ప్రభాతవార్త*

అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలు ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి ఇవ్వడానికి సిద్ధమైనట్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించిన నేపథ్యంలో ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారికి ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని భూమిలేని వ్యవసాయ కూలీ



కుటుంబాలకు సంవత్సరానికి 12,000 చొప్పున అందించనున్నట్లు ఉపాధి హామీ పథకం లో నమోదు చేయబడిన వారికి ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజుల పని చేసిన వారికి, గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత స్థానిక అధికారులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు నిరంతరం కొనసాగనున్న దరఖాస్తుల ప్రక్రియ

### ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో భాగంగా గురువారం చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభలలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లు వెల్లడిస్తున్నారని ఆ వివరాలు ఫైనల్ కావని పేర్కొన్నారు. ప్రజాపాలనలో, మీసేవ ద్వారా, ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల దరఖాస్తులు పరిశీలించి ఫైనల్ జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుత జరుగుతున్న గ్రామసభలలో సంక్షేమ పథకాల మూసాయిదా జాబితాలో తమ పేర్లు రాలేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రస్తుతం గ్రామసభ పేర్లలో . రాష్ట్రంలో వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి నిరంతరం దరఖాస్తు స్వీకరిస్తూనే ఉంటామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసే సమయంలో కొందరు ప్రజలు వారికి ఏ సంక్షేమ పథకం కావాలో దానికి టిక్ చేయ లేదని అయినప్పటికీ వారందరూ కూడా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన జాబితాను అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేస్తారని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించే విషయమై ప్రజలకు ఎటువంటి అనుమానాలు ఉన్న మండల కార్యాలయంలో, జిల్లా కార్యాలయాలలో



అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అందజేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి విడతలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అందేలా చర్య లు చేపడతామన్నారు. అనంతరం చందుపట్లలో కొందరు లబ్ధిదారులు సమస్యలు విని సమాధానాలు తెలిపారు. గ్రామానికి చెందిన ఒకరు తాను ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నానని తన పేరు జాబితాలో రాలేదని పేర్కొనగా ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను కూడా పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిపారు . చందుపట్ల (బి) గ్రామం తనకు ఇష్టమన్న కలెక్టర్, తాను వ్యక్తిగతంగా ఒకసారి గ్రామాన్ని సందర్శించినట్లు పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు చైతన్యవంతులని ఇక్కడ యువత చదువుతోపాటు వ్యాపార రంగాలలో ముందు ఉండడం అభినందనీయం అని పేర్కొన్నారు. చందుపట్ల గ్రామాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సిహెచ్ కృష్ణయ్య, ఇతర టీం సభ్యులు పాల్గొన్నారు.

# జాబితాలో పేర్లు లేకపోతే దరఖాస్తులు చేసుకోండి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 28 వ వార్డు లో జరిగిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26 నుండి అమలు చేయబోయే నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు లాంటి పథకాలకు లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ /వార్డు సభలు నిర్వహించటం జరుగుతుందని సభలో చదివిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. 28 వ వార్డు లో గతంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు 461 మంది దరఖాస్తు చేసుకోగా 46 మందికి ఇండ్ల స్థలాలు ఉండగా , 415 మందికి ఇండ్ల స్థలాలు లేవని అలాగే రేషన్ కార్డుల గురించి 295 దరఖాస్తు లు రాగా అందులో ప్రజా పాలనలో 195, మీ సేవా ద్వారా 50, కలెక్టరేట్ ద్వారా 50 మొత్తం 295 దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. గురువారం నిర్వహించిన 28 వ వార్డు ప్రజాపాలన వార్డ్ సభలో



ఇందిరమ్మ ఇండ్ల కొరకు 113 కొత్త దరఖాస్తులు, రేషన్ కార్డులు కొరకు 123 దరఖాస్తులు వచ్చాయని పరిశీలిన తదుపరి అర్హులైన జాబితాను రూపొందించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే 28 వార్డు లో జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, అలాగే జాబితాలో పేరు లేకపోయినా వార్డ్ సభలో దరఖాస్తు చేసుకోవాలని తదుపరి క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన జాబితా ను జనవరి 26 నుండి విడుదల చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, 26వ వార్డ్ కౌన్సిలర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి (పిఎచ్ సి ) ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

*వేములపల్లి , జనవరి 23: (ప్రభాత వార్త:*

ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు రిజిస్టర్ లను, డెలివరీల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చూడాలని, అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు .ప్రతిరోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నది? ఎలాంటి జబ్బులతో వస్తున్నది? ఆమె అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఆసుపత్రులను సీజ్ చేస్తామని, అంతేగాక అలా చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని ,ముఖ్యంగా ప్రసవాలకు సంబంధించి హైరిస్కు కేసులను జాగ్రత్తగా చూడాలని, అవసరమై న కష్ట సమయంలో మాత్రమే ఏరియా ఆసుపత్రికి పంపించాలని ,అవసరం లేకున్నా పంపించకూడదని తెలిపారు.



# నూతన బస్టాండ్ నిర్మాణం కొరకు రూ.3.75 కోట్లు

**- అన్ని వసతులతో కొత్త బస్టాండ్ పునర్ నిర్మాణం**



**- టెండర్లు పూర్తి కాగానే పనులు మొదలు పెట్టనున్న అధికారులు**

**- ప్రయాణీకులకు అన్ని వసతులతో అందుబాటులోకి రానున్న కొత్త బస్టాండ్**

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 (ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కోదాడ రోడ్డులో ఉన్న ప్రస్తుత కొత్త బస్టాండ్‌ను తొలగించి రూ.3.75 కోట్లతో అన్ని వసతులతో సౌకర్యవంతమైన బస్టాండ్ భవనాన్ని,ప్లాట్‌ఫాంలు,టాయ్‌లెట్స్,విశ్రాంతి బెంచీలు, కంట్రోలర్ రూమ్‌తోపాటు ప్రయాణీకులకు కావలసిన అన్ని రకాల వసతులతో నిర్మించేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో నిధులు త్వరలో విడుదల కానున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన పాత తాలుకా హుజూర్‌నగర్‌లో 2 బస్టాండ్‌లు ప్రస్తుతం ఉండగా అందులో ఒకటి పట్టణంలోని నడిబొడ్డులో తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న పాత బస్టాండ్ ఒకటి కాగా, రెండవది కోదాడ రోడ్డులో ఇందిరా చౌక్ సమీపంలో ఉన్న కొత్త బస్టాండ్ మరొకటి. అయితే రెండు బస్టాండ్లలో బస్సులు నిలిచేందుకు, ప్రయాణీకులు కూర్చునేందుకు సరైన వసతులు, మంచినీటి సౌ కర్యం ,ఆర్టీసీ టాయ్‌లెట్స్, ఇతర సౌకర్యాలు లేక చాలా మంది ప్రయాణీకులు బస్టాండ్‌కు రాకుండానే రోడ్లమీద నిలబడి బస్సుల ద్వారా ప్రయాణం చేస్తున్న విషయం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి పలువురు తీసుకువెళ్లడంతో స్పందించిన మంత్రి వెంటనే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లి నిధులు మంజూరుకై తెలపగా ఇటీవల హుజూర్‌నగర్, కోదాడలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి వచ్చిన మంత్రి నూతన బస్టాండ్‌ను నిర్మించడం కోసం రూ. 3.75 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. అయితే ఈ నిధులు కొన్నిరోజుల్లో ఆర్థికశాఖ అనుమతితో మంజూరు కాగానే బస్టాండ్ నిర్మాణానికి టెండర్లు పిలిచి త్వరితగతిన అన్ని వసతులతో కూడిన చక్కని బస్టాండ్‌ను హుజూర్‌నగర్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పట్టణంలో ని పాత బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నా స్థలం విషయంలో స్థానిక మున్సిపాలిటీకి, మసీద్ కమిటీకి మధ్య కొన్ని సంవత్సరాలుగా వివాదం నడుస్తుంది. మొదట ఈ బస్టాండ్‌కే నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని భావించినా కోర్టు వివాదం కారణంగా నిర్ణయాన్ని వాయిదా వేసి కొత్త బస్టాండ్‌నే మరింత హంగులతో అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంచి బస్టాండ్‌ను నిర్మించి ప్రయాణీకుల బాధలు తొలగించేందుకు జరుగుతున్న ప్రయత్నాల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం ) జనవరి 23 (ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలు పెరగని పోరాట యోధుడు నేతాజీ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువత్ యువతకు వారు స్ఫూర్తి దాయకమన్నారు

## పేదలందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*మిర్యాలగూడ, జనవరి 23 (ప్రభాతవార్త)*

పేదలందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జిగోదాల జానకీరామ్‌రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక 25వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల దరఖాస్తులు, రేషన్‌కార్డులోపిల్లల పేర్లు చేర్పుటవంటి దరఖాస్తులను ప్రజాపాలన గ్రామసభలో వార్డు అఫీసర్ శ్రావణికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు అధైర్య పడవద్దని, ప్రజాపాలన నిరంతరంకొనసాగుతుందన్నారు. వార్డుల్లో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.



అనంతరం ప్రజాపాలన వార్డు సభను మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కృపాకర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, ఉపేందర్,శ్రీనివాస్, రాథోడ్, పందిరి వేణు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## ఘనంగా నేతాజికి ఘన నివాళులు

*మిర్యాలగూడ, జనవరి 23 (ప్రభాతవార్త)*



అజాద్ హిందూఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజి సుభాష్‌చంద్రబోస్ 129 జయంతి వేడుకలు గురువారంఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో గాంధీనగర్‌లో జరిగిన వేడుకలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) హాజరై నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. అజాద్‌హింద్ ఫౌజ్ ఏర్పాటుచేసి స్వతంత్రం కోసం నేతాజీ చేసిన కృషిని భావితరాలకు తెలియజేయాలన్నారు. దేశ సమగ్రతకు అందరూ కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దైద సోమసుందర్,వార్డు ఇంచార్జి ఉబ్బపల్లి కాశయ్య, ఉపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్, కల్పనతో పాటు దైద రవి, దైద శ్రీనివాస్, బంటు విటి, ఉబ్బపల్లి సైదులు, చిన్నపంగు శ్రావణ్, రాజశేఖర్, దైద కిరణ్, శ్రీకాంత్, ఉబ్బపల్లి శంకర్, దైద గోపి, అవిరెండ్ల సందీప్, అవినాష్, శరత్‌కుమార్, షేక్ రూహిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షమే కమ్యూనిస్టుల లక్ష్యం

**-ప్రజా ఉద్యమాలతో పాలకుల విధానాలను ఎండగడతాం**

**-25 నుండి 28 వరకు సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలు**

**-శ్రీనివాస్‌రెడ్డి విగ్రహావిష్కరణలో తమ్మినేని వీరభద్రం**



*మిర్యాలగూడ, జనవరి 23 (ప్రభాతవార్త)*

ప్రజల పక్షాన పోరాటం చేసి కష్టజీవుల హక్కుల సాధనే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని, ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మిర్యాలగూడలో గురువారం గాదె శ్రీనివాస్‌రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ముందుగా ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే సిపిఎం జెండాను సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు్ఆరుపల్లి సీతారాములు అవిష్కరించారు. అక్కడి నుండి రాజీవ్‌చౌక్ మీదుగా రామచంద్రగూడెంలోని గాదె శ్రీనివాస్‌రెడ్డి స్తూపం వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. గాదె శ్రీనివాస్‌రెడ్డి విగ్రహావిష్కరించిన అనంతరం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుమల్లు లక్ష్మితో కలిసి ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసి అమరులైన ఉద్యమ నాయకుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు





లోకల్ బాడీ ఎన్నికల వరకే ఉంటాయని, దేశంలో కమ్యూనిస్టులను నాశనం చేసే శక్తి ఏ పార్టీలకు లేదని, గెలుపు ఓటములుసంబంధం లేకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమిస్తామన్నారు. కమ్యూనిస్టుల పోరాటలతోనే ప్రజలకు విద్య,వైద్యం, ఇతర సౌకర్యాలు అందుతున్నాయని, మతోన్మాద బిజెపికి సీట్లు తగ్గిన ఇంకా ప్రైవేట్ విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు.చరిత్రలో కమ్యూనిస్టులను ఎప్పటికి వంచించలేరని, కాంగ్రెస్‌పాలనలో హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. బస్సు ఫ్రీ పథకం తప్పఏదీ అమలు చేయలేదని, పథకాల అమలులో అన్ని పార్టీలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్న రేవంత్‌రెడ్డి ఏకపక్షంగానిర్ణయాలు తీసుకుంటారని అవేదన వ్యక్తం చేశారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన విషయంలో చర్చలకు కూడా పిలవలేదని ఆరోపించారు.రానున్న కాలంలో ప్రజల పక్షాన ఉద్యమాలు చేసేందుకు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యులు సుదాకర్‌రెడ్డి, డబ్బీకార్ మల్లేష్, నారి ఐలయ్య, కందాల ప్రమీల,పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, పోలేబోయిన వరలక్ష్మి,వరకురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్‌నాయక్, అయూబ్, గాదె పద్మ, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులునరేష్, ఖమ్మంపాటి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు సైదానాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు**





*మిర్యాలగూడ, జనవరి 23 (ప్రభాతవార్త)*

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు.గురువారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో అంగన్‌వాడీ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన దుస్తులను మాజీసర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డివిద్యార్థుల మెస్‌చార్జీలు రెండింతలు పెంచారని, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ది కోసంనిరంతరం పనిచేస్తున్నారని, ప్రజాప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి లబ్ది చెందాలనే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉగ్గిడి అంజయ్యయాదవ్, బడేటి నాగరాజు, జంగిలి లింగయ్యయాదవ్, జెట్టి వెంకటయ్య, అంజయ్య,సాధినేని అంజయ్య, అంగన్‌వాడీ టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అందోళణ చెందొద్దు..అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

*మిర్యాలగూడ, జనవరి 23 (ప్రభాతవార్త)*





ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికబద్ధంగా పనిచేస్తుందని,అందులో భాగంగానే ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందిస్తామనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంగూడూరు, అడవిదేవులపల్లి మండల కేంద్రాల్లో జరిగిన గ్రామసభల్లో అయన పాల్గొన్నారు. అయా జాబితాల్లో పేర్లు లేని వారు అందోళన చెందవద్దని, ఈ గ్రామసభల్లోనే అయా పథకాలకు అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని, ప్రజా ప్రభుత్వానికి ప్రజల అండదండలుఉండాలని, ప్రభుత్వం పేదల సంక్షేమంకొరకు చేపడుతున్న కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టెబోయిన రామలింగయ్య, మాజీ సర్పంచ్ నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పాక రాజశేఖర్‌యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగారెడ్డి, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి,గణతి పుష్పమ్మ, బొగ్గరాపు కృష్ణయ్య, బొడ్డు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*గోగువారిగూడెం(మిర్యాలగూడ), జనవరి 23 (ప్రభాతవార్త)*

సమగ్ర శిశు అభివృద్ది పథకం(ఐసిడిఎస్) అధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వాణి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెంగ్రామంలో గురువారం అంగన్‌వాడి కేంద్రం-1లో ప్రధానోపాధ్యాయులు కోట్యానాయక్‌తో కలిసి చిన్నారులకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత ఆదేశాలమేరకు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తారని, కిశోర బాలికలకు, గర్భిణీలు,బాలింతలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ-1 టీచర్‌జంగా మల్లేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి జగదీష్‌చంద్రప్రసాద్, ఉపాధ్యాయులు జనార్ధనాచారి, కవిత తదితరులుపాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తాం

## - జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

మేళ్లచెరువు జనవరి 23 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువు గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ అర్హత గ ల కుటుంబాలందరికీ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి వివరించారు. ఈ పథకాలు నిరంతరం అమలులో ఉంటాయని, పేద కుటుంబాలకు, అర్హత గల కుటుంబాలకు అందరికీ తప్పనిసరిగా అందుతా యని, సొంత ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అనా ్నరు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. మేళ్లచె ెువు,రామాపురం,వె ంకటరామా పురం,యతి రాజపురంతండా ,ఎర్రగట్టుత ండా,కప ్పలకుంటతండా గ్రామాలలో జరిగిన గ్రామసభలలో లబ్దిదారుల పేర్లను, ప్రభుత్వ పథకాలను సుదీర్ఘంగా వివరించారు. ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సభలలో జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ గజవెల్లి శ్రీనివాస్,తహసీల్దా ర్ పోలేని



జ్యోతి,ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ,ఎస్ఐ పరమేష్,మహ్మద్ అబు ్దల్ ఫరీద్,మహ్మద్ మోషిన్‌బాబా,కన్నెకంటి శైలజ,జకోత్ పద్మ,హసావత్ సుశీల,చింతల చెరువు గోపి,చలికంటి నరేష్,వరకాల వినోద్‌కు మార్,కాకుమాను వెంకటరెడ్డి,రచ్చ వెంకటేశ్వర్‌రెడ్డి,రామిశెట్టి శ్రీనివాస్, మహ ్మద్ అబ్దుల్ సుభానీ,దొంతగాని‌శ్యాంకుమా ర్,ఆకాశపు పవన్‌కుమా ర్,గోరుగంటి దీప్తి,షేక్ మోసిన్,కొత్త ఉపేందర్,సందీప్‌రెడ్డి,కృష్ణవేణితోపాటు అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది,మాజీ ప్రజా ప్రతి నిధులు,అన్ని పార్టీల నాయకులు,భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు

నేరేడుచర్ల జనవరి 23 (ప్రభాతవార్త)

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని నేరేడుచర్ల మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5,6,12,13 వార్డులలో నిర్వహించిన వార్డు సభల లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు అమలు కార్యక్రమాల భాగంగా అర్హులైన రేషన్ కార్డుదారులు, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు ఇండ్ల స్థలం లేని వారి జాబితా ప్రకటించినప్పటికీ, అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత 11 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని, రైతు రుణమాఫీ 90 శాతం పూర్తయిందని, ఈనెల 26 నుండి రైతు భరోసా మొదలవుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ నాలుగు సంవత్సరాల పాటు నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు, మండలంలోని చిల్లేపల్లి మేడారం కందుల వారి గూడెం పులగంబండ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రేషన్ కార్డులు ఇందిరమ్మ భరోసా జాబితాను



ప్రదర్శించిచారు ఆయా గ్రామ సభల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, తహసీల్దార్ సురగిసైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, ఎంపీ ఓ హరి సింగ్, మండల వ్యవసాయ అధికారి జావేద్, ఎస్ఐ రవీందర్, ఆర్ ఐ నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ ఛైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శులు నాగేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి, రమావత్ వర్మ, బచ్చలకూరి అరుణ శ్రీ ,మునిసిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష ఉత్తరాల పోస్టు ను జయప్రదం చేయండి

నేరేడుచర్ల జనవరి 23 (ప్రభాతవార్త)

ధర్మ సమాజ్ పార్టీ , బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి లక్ష ఉత్తరాల పోస్ట్ చేయు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకుడు అవిరెండ్ల నాగేంద్రబాబు కోరారు గురువారం నేరేడుచర్ల లో లక్ష ఉత్తరాల పోస్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారతదేశ సమస్తాన్ని అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగమని అన్నారు, భారత గణతంత్ర దినోత్సవం , భారత రాజ్యాంగ అమలైన దినోత్సవం రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని కోరారు , ఈ విషయాన్ని జీవో ద్వారా అమలు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులు యడవెల్లి అరుణ్, ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి యల్లయ్య , మంద కాంతయ్య , ఉట్కూరి సైదులు చిలకరాజు నాగరాజు పోతుగంటి మధు, నరేష్ అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉర్సు ఉత్సవాల ప్రారంభం

## నేడు పవిత్ర గంధోత్సవం.

## ప్రారంభించనున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

పాలక వీడు, జనవరి 23 (ప్రభాతవార్త):

సకల మతస్తులు ఆరాధ్య దైవంగా కొలిచే జనం దేవుడి (జాన్ పహాడ్ సైదన్న ) దర్గా ఉర్సు ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా, సాంప్రదాయ బద్ధంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు జరిగే ఉత్సవాల్లో తొలి రోజు గుసూల్ ఏ షరీఫ్ కార్యక్రమం వేకువజామున ప్రారంభమైంది. దర్గా ముజావర్ సయ్యద్ జానీ బాబా గృహం నుంచి మేళ తాళాలతో, గంధం కలశాలతో దట్టీలను తలపై ఎత్తుకొని ఊరేగింపుగా దర్గాలోని హజరత్ సయ్యద్ మొహినుద్దీన్ జాన్ పాక్ షహిద్ రహమతుల్లా అలై అతని సోదరుడు సమాధులతో పాటు వెలుపల ఉన్న సైనిక బృందాల సమాధులపై గంధం చల్లి, పూలమాలలు దట్టీలతో అలంకరించారు. సమాధుల చుట్టూ మహిళలు కొవ్వొత్తులు వెలిగించి పూజలు నిర్వహించారు. గంధం సమాధుల పైకి ఎక్కించే కార్యక్రమంలో ఫకీర్ల గానాలాపన హోరెత్తించాయి. నేడు రెండో రోజు జరిగే పవిత్ర గంధోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభం ప్రారంభించనున్నారు. ప్రతి పది నిమిషాలకో బస్సు ఉర్సు వేడుకలకు వచ్చే భక్తుల సౌకర్యం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి దామరచర్ల మీదుగా 15 బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కోదాడ డిపో నుంచి నేరేడుచర్ల మీదుగా జాన్ పహాడ్ దర్గా వరకు 15 బస్సులను నడపనున్నట్లు ఆ డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. సూర్యాపేట డిపో నుంచి ఐదు బస్సులను నడపనున్నట్లు డి యం తెలిపారు. ఉర్సు వేడుకలకు పటిష్ఠ బందోబస్తు. జాన్ పహాడ్ దర్గా ఉర్సు వేడుకలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఉర్స్ ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 8 మంది సీఐలు, 27 మంది ఎస్సైలు, నాలుగు స్పెషల్ పార్టీ బలగాలతో 460 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ తో పాటు ప్రతిక్షణం అప్రమత్తత కోసం సుమారు 40 సీసీ కెమెరాలు తో నిఘా ఏర్పాటు చేసినట్లు పాలక వీడు ఎస్సై లక్ష్మీ నర్సయ్య తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు. ఉర్సు వేడుకల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం గంధం ఊరేగింపునకు అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండడం కోసం నేరేడుచర్ల నుంచి వచ్చే వాహనాలను జాన్ పహాడ్ గ్రామ సమీపంలో , దామరచర్ల నుంచి వచ్చే వాహనాలను శూన్యపహాడ్ రోడ్డులో టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కు వేర్వేరుగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. వీటితోపాటు దర్గా ఆవరణలో వివిధ శాఖలకు సంబంధించిన శిబిరాలను ఏర్పాటు చేశారు. గంధోత్సవానికి హాజరుకానున్న ప్రముఖులు. తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ సయ్యదరని కమిటీ ప్రతినిధులు తెలిపారు.




# పలు వార్డులలో ప్రజాపాలన వార్డు సభలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని 15, 16, 17, 18, 19, 20, 21 వార్డులలో గురువారం ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో రే షన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను వార్డులలో చదివి వినిపించారు. ఈ కార్య క్రమంలో భాగంగా అర్హులై ఉండి జాబితా లో పేర్లు రాని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డిలు మాట్లాడు తూ అర్హులైన ప్రతి ఒక ్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈనెల 26 నుండి రేషన్ కార్డులు అర్హులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక ్కరు ప్రభుత్వ పథకాలకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయనట్లయితే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్ర మంలో డిటి నాగేందర్,గెల్లి రవి, ఏఎస్ఐ బలరాంరెడ్డి,పలువురు వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# నేడు రేపు న్యాయవిజ్ఞాన సదస్సులు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ కోర్టులో శుక్ర, శనివారాల్లో జాతీయ న్యాయ సేవాసంస్థ ప్రణాళిక అమల్లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడానికి హుజూర్‌నగర్ 2వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యాంశ్రీ ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 5గం.లకు మైనార్టీ బాలికల పాఠశాల అండ్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదసు ్స జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికలకు ఉన్న చట్టపరమైన హక్కులు, రక్షణల గురించి నా ్యయమూర్తులు, న్యాయవాదులు వివరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సబ్ జైల్‌లో శనివారం ఖైదీలకు న్యాయ విజ్ఞా న సదసు ్స నిర్వహించి వారికి చట్ట ప్రకారం ఉన్న హక్కులు, రక్షణవంటి విషయాల గురించి అవగాహన, న్యాయ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఇంఛార్ ్జ సీనియర్ సివిల్ జడ్జి సురేష్,జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, బార్ అ సోసియేషన్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, న్యాయవాద సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

# కొనసాగుతున్న గ్రామసభలు

హుజూర్ నగర్ రూరల్, జనవరి23, (ప్రభాతవార్త):

ప్రజాపాలన గ్రామసభలు హుజూర్ నగర్ మండలంలో మూడో రోజు కొనసాగుతున్నాయి. గురువారం మండలంలోని గోపాలపురం ,కరక్కాయలగూడెం , సీతారాంపురం, శ్రీనివాసాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో లావణ్య లు పాల్గొన్నారు. గోపాలపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో స్వల్ప వాగ్వాదం జరిగింది. అర్హులను కాదని అనర్హులని ఎంపిక చేస్తున్నారంటూ గ్రామస్తుల ఆందోళన చేశారు. గ్రామ సభల పేరుతో కాంగ్రెస్ సభలు నిర్వహిస్తున్నారని బీజేపీ పార్టీ నాయకులు అంబళ్ళ నరేష్ గౌడ్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయలేక ప్రజలలో వచ్చిన వ్యతిరేకతను పక్కదారి మళ్ళించి స్థానిక ఎన్నికలు పోవడం కోసమే ప్రభుత్వం ఈ సభలను నిర్వహిస్తుందని అన్నారు . . నాలుగు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో రైతు భరోసా12 , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 152 , కొత్త రేషన్ కార్డుల కోసం 278 , ఇందిరమ్మ ఇల్లు 370 కొత్తగా ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో లావణ్య తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

*జనవరి 23 ప్రభాతవార్త*

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణం ఏఎస్ఆర్ గార్డెన్ లో జాతీయ రోడ్డుభద్రత వారోత్సవాలలో భాగంగా సడక్ సురక్షా అభి యాన్ జాగ్రత్తను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రవాణా శాఖ జిల్లా అధికారి సాయి కృష్ణ లు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు నియమా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను



నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. తాగి డ్రైవింగ్ చేయొద్దని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపొద్దని తెలిపారు. విద్యార్థులతో డ్రైవింగ్ చేస్తే మీ తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని అన్నారు..ఈ కార్యక్రమం లో ఏసీపీ రమేష్ కుమార్,సీఐ కొండల్ రావు, ఎం వి ఐ ఆనంద్ శ్యాంప్రసాద్, ఏ ఎం వి ఐ శ్రీకాంత్, ఏ ఎం వి ఐ హర్షవర్ధన్, డాక్టర్ భార్గవి,ఎస్ ఐ రజినీకార్, తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్ష డబ్బులు మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*ఆలేరు జనవరి 23 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు వేల గొంతులు లక్ష డబ్బులు మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ ఎఫ్ ఎం ఈ ఎఫ్ అనుబంధ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని



డప్పు కళాకారుల ప్రదర్శనకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మోత్కూరి ఐలయ్య, తాటికాయల నరేందర్, గూడపు మధు, స్టేట్ కోఆర్డినేటర్ ఎర్ర సూర్యం, మహేందర్, కర్ణాకర్, ఎంఎస్ఎఫ్ రమేష్ ,గంధ మల్ల నవీన్, తిప్పారం మల్లేష్, సుక్క సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# గోదావరి జలాలతో చాడ గ్రామాన్ని సస్య శ్యామలం చేస్తా

*మోటకొండూర్ జనవరి 23 ప్రభాతవార్త*

గోదావరి జలాలతో చాడ గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తానని అన్నారు మండల పరిధిలోని చాడ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను మా ప్రభుత్వంలో ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి



ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి, ఆర్డీవో కృష్ణ రెడ్డి , డిఆర్డిఓ నాగిరెడ్డి , ఎం పి డి ఓ ఇందిర,ఎ ఓ రమాదేవి, ఆర్ ఐ రామారావు, ఎ పి ఎం సత్యనారాయణ, ఎ పి ఓ అరుణకుమారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు ఎంపీడీవో ఇందిరా

*మోటకొండూర్ జనవరి 23ప్రభాతవార్త*

ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎంపీడీవో ఇందిరా అన్నారు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించిన జాబితాలను చదువుతున్న క్రమంలో జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు దీంతో గ్రామసభ రసాభాసగా మారాయి అధికారులు, గ్రామస్తులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు .జాబితాల్లో పేర్లు ఉన్న వారు ఆనందం వ్యక్తం చేస్తుంటే పేర్లు రాని వాళ్ళు అధికారులపై మండిపడ్డారు అర్హులను పక్కన పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. . అక్కడే అందుబాటులో ఉన్న పోలీస్ సిబ్బంది అధికారులు కలిపించుకొని వాగ్వాదానికి దిగిన నాయకులను సముదాయించారు జాబితాలో పేర్లు లేని ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి జాబితాలో పేర్లు రాని ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీఓ చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు గ్రామ ప్రజలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

*ఆలేరు జనవరి 23 ప్రభాతవార్త*

సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ అన్నారు. గురువారం ఆలేరు మండలం గుండ్ల గూడెం, గొలనుకొండ, భైరం నగర్, గ్రామాలతో పాటు ఆలేరు మున్సిపాలిటీ లోని 6,7,8,బహదూర్ పేట వార్డుల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు,ఏ ఎం సీ మాజీ డైరెక్టర్ కుండే సంపత్, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ కుళ్ళ సిద్ధులు, వట్టిపల్లి సిద్దిరాజు,సిద్దిమల్లి, అంగడి ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు పర్ని నరేష్,కమ్మంపల్లి శ్రీరాములు, గజరాజు ప్రకాష్, రంజిత్,రాజేష్,సాయిలు, కార్తీక్, వినయ్, తదితరులు పాల్గొన్నారు




## మండలంలో మూడవరోజు గ్రామసభలు

*తుర్కపల్లి, జనవరి 23 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలంలో మూడవరోజు గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని దత్తాయి పల్లి గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో, నాగాయపల్లి గ్రామంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో, కొండాపూర్ గ్రామంలో తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని దయ్యం బండ తండా, రాంపూర్ తండా, రామోజీ నాయక్ తండ, మల్కాపురం, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల కోసం గతంలో ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారు కాకుండా మిగతా వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు

## బ్రిడ్జిల నిర్మాణంలో పాలకుల జాప్యంతో ప్రయాణికుల ఇబ్బందులు

*రాజాపేట, జనవరి 23 ప్రభాతవార్త*



రాజాపేట మండలం రేణికుంట బేగంపేట మధ్యలో ఉన్న వాగు పైన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని గురువారం భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖలు పరిశీలించారు . శంకుస్థాపన చేసి 18 నెలలు గడుస్తున్నప్పటికీ పని మొదలుపెట్టి 12 నెలలు గడిచినప్పటికీ పనుల్లో తీవ్ర జాప్యం కారణంగా రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంట్రాక్టర్ మాత్రం లాభార్జన ధ్యేయంగా ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేయకుండా పనులు చేయడం రోడ్డు కనెక్టివిటీ తెగిపోవడం వల్ల ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారన్నారు. ఏమర్జెన్సీ సేవలకు ఆటంకాలు జరుతున్నాయని, ఆర్ ఎం బి అధికారులు రోడ్ సేఫ్టీ అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి, కొత్తపల్లి ప్రసాద్, మండల యువమోర్చా ఉపాధ్యక్షుడు ఐరేని శ్రీధర్, యువ మోర్చా గ్రామ శాఖ అధ్యక్షులు రేగొండ మధు, బొడ్డు బాలమల్లు, నాగార్జున, బండి సిద్ధులు, కొండల్ రెడ్డి, బింగి సీతారాములు, గౌడ మధు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే జాబితాపై ముల్లగూడెంలో ఆందోళన

*రాజాపేట, జనవరి 23 ప్రభాతవార్త.*



రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ప్రజలు కొద్దిసేపు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల జాబితా రైతుబంధు భరోసా సర్వే జాబితా చదివి వినిపించిన సమయంలో ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఎ. ఎస్. ఐ. నాయుడు ప్రజలకు నచ్చ చెప్పారు. ముల్లగూడెం తో పాటు, రఘునాథపురం బొందుగుల, పాము కుంట కొండ్రెడ్డి చెరువు, పుట్టగూడెం గ్రామాలలో కూడా ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్, తాసిల్దార్ దామోదర్ ఎంపీడీవో నాగవేణి ఎంపిఓ ఆవుల కిషన్ ఎంఈఓ చందా రమేష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ అధికారి శాంత నిర్మల ఏవో పద్మజ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

.. నూతనకల్ .. జనవరి 23 ప్రభాతవార్త..

...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ నియోజకవర్గం అధ్యక్షులు పాల్వాయి నాగరాజు అన్నారు గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆన్నారు . ఏడాది కాలంలోనే ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పథకాలు అమలు అయ్యాయని తెలిపారు అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులను, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులో పేరు నమోదు కానీ వ్యక్తులకు నూతనంగా నమోదు చేసుకునే అవకాశం, వంటి అనేక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. గత పాలనా కాలంలో గడిచిన 10 సంవత్సరాలలో కుటుంబ నియంత పాలనా కొనసాగిందని విమర్శించారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పుట్టిన బిడ్డకి 10 సంవత్సరాలు వచ్చినప్పటికీ రేషన్ కార్డులో పేరు నమోదు చేసుకునే



అవకాశం కలగలేదని, ఐదు సంవత్సరాలుగా నూతన పెన్షన్ ఇవ్వలేదని, రైతుబంధు కూడా నూతనంగా దరఖాస్తు అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. గత పాలకుల కాలంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు, నిధులు మళ్లీ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ఇళ్లకే చేరాయని విమర్శించారు. ఇలాంటి రాజకీయ పక్షపాత వైఖరి కలిగిన ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలను మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గ శాసనసభ సభ్యులు మందుల సామిల్ ఏడాది కాలంలో 1203 కోట్లతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాణాల సుదర్శన్ రెడ్డి సురకంటి చంద్రారెడ్డి, అనంతల వెంకన్న , నాగమల్లు, పులుసు రవి కుసు వెంకన్న, బత్తుల వెంకటనర్సు, సురేష్ ,నాగార్జున మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్,గొలుసుకట్టు మార్కెటింగ్ యాప్ లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

..నూతనకల్. జనవరి 23 ప్రభాతవార్త.

ఆన్లైన్,గొలుసు కట్టు,మల్టీ లెవెల్ మార్కెటింగ్ ల పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,గొలుసుకట్టు వ్యాపారాల జోలికి ప్రజలు వెళ్లి మోసపోవద్దని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల,ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు.కొన్ని గంటల్లో,ఒక రోజులోనే,వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తానంటూ,ఆన్లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ,ఆశావాహులకు ఎర వేస్తున్నారని,ఆన్లైన్ ట్రేడింగ్, గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్టూడెంట్స్,రిటైర్డ్ ఉద్యోగులు,మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో,నమ్మిస్తూ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన సంవత్సరానికి రెట్టింపు అవుతుందని,తమ కంపెనీ మెంబర్ గా జాయినై వాటిని అమ్మితే లక్షలు సంపాదించుకోవచ్చు అని మాయమాటలు చెప్పి జాయిన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రొడక్ట్స్,గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు,క్రిప్టో కరెన్సీ తో పాటు ఎడ్యుకేషన్ కు సంబంధించిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ సెమినార్లు పెట్టి లక్షలాది మందిని బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు.సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్ లు, స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు.చాలామంది విదేశాల్లో ఉండి మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను ఒక రాకెట్ గా నడుపుతున్నారని, భారీ లాభాలతో పాటు లగ్జరీకార్లు, ఫారెన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతారని తెలిపారు.సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు చూసి కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచితంగా అత్యాశకు పోయి గుర్తు తెలియని యాప్ లలో పెట్టుబడి పెట్టి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు,ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహేంద్రనాథ్,ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సంస్కృతి, సంప్రదాయాల పునర్జీవానికి కృషి చేయాలి

. త్రిపురారం. ప్రభాతవార్త:

గిరిజనుల భాష, లిపి గుర్తింపుతో పాటు వారి సంస్క ృతి సంప్రదాయాలను పరిరక్షణ కు కృషి చేయాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. గురువారం మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన సంఘం డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతులు గోత్రనామాలతో కూడిన సమగ్ర సమాచారంతో భవిష్యత్ తరాలకు ఉపకరించే పనికి సంకల్పించిన నిర్వాహకులను అభినందించారు. బంజారాలు ఏ స్థాయిలో, ఏ ప్రాంతంలో ఉన్న కులాచారం ప్రకార నిర్వహించే పండుగలు వేడుకలను సమిష్టిగా జరుపుకుంటూ తమ ఆచార, వ్యవహారాలతో పాటు తమ అలవాట్లు ఆహార్యంతో జాతి ఉన్నతికి తోడ్పడుతూ సంప్రదాయాలను కొనసాగించాలన్నారు. గిరిజనులు విద్యా ప్రాముఖ్యతను గుర్తించి విద్యావంతులై ఇతర సామాజిక వర్గాలను



సమన్వయం చేసుకుంటూ సామాజిక స్పృహతోసమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, బాలు నాయక్, ఉపాధ్యాయులు సైదయ్య, స్వామి, దశరథ నాయక్, శ్రీనివాస్,లక్ష్మీ, ఝాన్సీ, లలిత, తిరుపతమ్మ, సరస్వతి తదితరులున్నారు.

## ఫీల్డ్ ఆఫీసర్ ను నియమించాలి

:మాడుగులపల్లి, జనవరి 23 ప్రభాతవార్త

.తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఇవి గ్రామీణ ప్రాంతాలలో రైతుల కోసం, గ్రామీణ ప్రాంత ప్రజల బ్యాంక్ సేవలు, చిన్న మొత్తం పొదుపు లు, వారికి రుణాలిచ్చే క్రమంలో ఈ యొక్క గ్రామీణ బ్యాంక్ సేవలు కొనసాగుతుండ గా, మాడుగులపల్లి మండలంలోని ఆగమోత్కూర్ గ్రామం లో ఉన్న (టీజిబి) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో సరైనా స్టాఫ్ లేక, ముక్యంగా ఫీల్డ్ ఆఫీసర్ లేకపోవడం తో, నూతన క్రాప్ లోన్ కోసం వచ్చే రైతులు కొన్ని నెలలుగా కాళ్ళు అరిగేలా బ్యాంక్ చుట్టూ తిరగాల్సి వస్తుందని, పనిభారం అంతా మేనేజర్ పై పడటం వలన, చేసేదేమిలేక రేపు, మాపు అంటూ.. రైతులు ప్రదీక్షణలు చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ విషయం పై బ్యాంక్ మేనేజర్ ను, సంప్రదించగా,( ఏపీజీవీబీ) నుంచి (టీజిబి) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గా, మారాక కొన్ని టెక్నీకల్ కారణాల చేత, (ఐఎఫ్ఎస్ సి) కోడ్ మారడం, నూతన (ఏటీఎమ్) ల జారీ చేయడం వంటి పలు కారణాల వలన నూతన క్రాప్ లోన్ లు ఇవ్వడం లో, కొంత ఆలస్యం జరుగుతున్నట్లు, ఫీల్డ్ ఆఫీసర్ నియామకం కోసం పై అధికారులకు అర్జీ పెట్టినట్లు తెలిపారు, త్వరలోనే సమస్య లు సమసి పోతాయని తెలిపారు.




సూర్యాపేట వార్త



## అర్హులను గుర్తించడానికి ప్రజాపాలన గ్రామసభలు

మద్దిరాల /జనవరి 23 :ప్రభాతవార్త :



అర్హులను గుర్తించడానికి ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నారని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రతి పేదవాడికి లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలలో పేర్లు లేని వారు అధైర్య పడవద్దు అని కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఇబ్రహీం, ఏఈ అఖిల్, ఆర్ ఐ వహీద్, ఏపీఓ వెంకన్న, ఏ ఈ ఓ అయేషా, తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పచ్చిపాల వెంకన్న తీ కుల సుధాకర్ రెడ్డి కొమ్మ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## అంజయ్యకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

నాగారం జనవరి 23డి

కొత్తపల్లి గ్రామంలో బీసీ సామాజిక వర్గం (కుమ్మరి )కి చెందిన లింగాల అంజయ్యని కులం పేరుతో దుం ్భషలాడి,భూతులు బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేసి చంపుతామంటూ బెదిరిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు యానాల సుధాకర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గైగుళ్ళ నిరంజన్ యాదవ్ పత్రిక ప్రకటన లో డిమాండ్ చేశారు.స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా మేము సమానత్వం కోరే



కమ్యూనిస్టులు అని చెప్పుకుంటూ కింది కులాలను ఆధిపత్య ధోరణితో కులం పేరుతో దుర్భాషలాలడం సరైనది కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ధర్మ సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి వీరయ్య గారు, రావుల వినయ్ గారు, పాక సౌందర్య గారు పాల్గొని లింగాల అంజయ్య గారికి మద్దతు తెలియజేయడం జరిగింది

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలి

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ హన్మంతరావు

## విధులకు డుమ్మా కొట్టిన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్

*చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త*





విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హన్మంతరావు హెచ్చరించారు. గురువారం ఆయన చౌటుప్పల్ కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్ట్రార్, ఓపి రిజిస్టార్‌లను పరిశీలించారు. విధులకు గైర్హాజర్ అయిన జనరల్ సర్జన్ డా॥వివేక్, నాచురోపతి డా॥గీత, కాంపౌడర్లు అశ్విని, మెర్సిలుక షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సమయ పాలన పాటించాలన్నారు. అనంతరం ఆస్పత్రిలోని ప్రతి వార్డును కలియతిరుగుతూ రోగులతో ముచ్చటించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న వైద్య సేవలను డాక్టర్లు, సిబ్బంది, రోగులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలోకి వెళ్లి సరిపడిన మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డును సైతం పరిశించారు. నాచురోపతి డాక్టర్ విధులకు హాజరు కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రోగులను ప్రైవేటు ఆస్పత్రికి పంపిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వం రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల సదుపాయాలను కల్పించామని, ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం అందించాలన్నారు. అనంతరం పక్కనే నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆస్పత్రి నూతన భవనాన్ని సందర్శించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, డా॥ అలివేలు, ఆర్ఐ సుధాకర్‌రావు తదితరులున్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దండుమల్కాపుంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యామ్‌సుందర్ ముందిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా యువజనులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం పూర్వ అధ్యక్షులు పబ్బు రాజుగౌడ్, మల్కాజిగిరి బాబు, బొంతల ఓంప్రకాష్, తుంగ నర్సిరెడ్డి, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, ఈడుదుల హరిప్రసాద్, ముదిగొండ మహేష్, పిల్లి ఎర్రయ్య, దౌడి యాదగిరి, పటేల్ వెంకట్‌రెడ్డి, ఈడుదుల కేశవ్, నెల్లికంటి హరిప్రసాద్, ఎల్లంకి సురేష్‌చారి, ఈడుదుల పరమేష్, నెల్లికంటి శ్రీకాంత్, బుర్ర శివకుమార్, దౌడి రాజేష్, చందుపట్ల సాయినేత తదితరులున్నారు. అదే విధంగా సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డా॥చినుకని శివప్రసాద్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లింగోజిగూడెంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చినుకని యువరాజు, బోయ సంజీవ, దాచెపల్లి వెంకటరమణ, రాములు, కటకం నర్సింహా, దాచెపల్లి శ్రీమన్నారాయణ, బాతరాజు వెంకటేశం, ఊర్మిల రేణుక, సిద్దు తదితరులున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త*







పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో మున్సిపాలిటీలో గత మూడు రోజులుగా ప్రజా పాలన సభలను ఏర్పాటు చేసి అర్హులను గుర్తించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలనలో భాగంగా గురువారం మూడో రోజు మున్సిపాలిటీలోని 3,6,10,17,19వ వార్డుల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఆయా వార్డులో నిర్వహించిన వార్డు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు సాగుంతుందన్నారు. అర్హులైన ప్రతి పేద వాడికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, రైతు బీమా, రైతు బరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలను వర్తింప జేయడం కోసం నేడు గ్రామ, వార్డుల ప్రత్యేక సభలను ఏర్పాటు చేసి అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు పాటుపడుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా స్థానిక 10వ వార్డుల్లో నిర్వహించిన వార్డు ప్రజా పాలన సభను జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక జరిగేలా చూడాలని సూచించారు. ఈ సభల్లో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బండమీది మల్లేశం, నాయకులు సర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి, పెద్దగోని రమేష్‌గౌడ్, షాదీకాణా చైర్మన్ ఎండి.కరీం, నాయకులు వర్కాల రాము, మునుకుంట్ల సత్యనారాయణ, దేప రాజు, గోశిక వినయ్, పోలోజ శ్రీనివాసచారి, ఎండి.చాంద్‌పాషా తదితరులున్నారు. అదే విధంగా మండలంలోని అంకిరెడ్డిగూడెం, ఆరెగూడెం, ఎస్.లింగోటం, పీపల్‌పహాడ్, మందోళ్లగూడెం, ఎల్లగిరి, చిన్నకొండూరు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. సభలను మండల ప్రత్యేక అధికారితో పాటు ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, వ్యవసాయ శాఖ మండల అధికారి ముత్యాల నాగరాజులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు

*వేములపల్లి , జనవరి 23: ప్రభాత వార్త:*





వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు రిజిస్టర్ లను, డెలివరీల రిజిస్టర్ను తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చూడాలని, అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు .ప్రతిరోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నది? ఎలాంటి జబ్బులతో వస్తున్నది? ఆమె అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులులో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఆసుపత్రులను సీజ్ చేస్తామని, అంతేగాక అలా చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని ,ముఖ్యంగా ప్రసవాలకు సంబంధించి హైరిస్కు కేసులను జాగ్రత్తగా చూడాలని, అవసరమై న కష్ట సమయంలో మాత్రమే ఏరియా ఆసుపత్రికి పంపించాలని ,అవసరం లేకున్నా పంపించకూడదని తెలిపారు

# చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

*చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త*

రాష్ట్ర రాజదానికి సమీపంలో ఉంటూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ కేంద్రంలో నేటికీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమౌతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎప్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణలు అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల 24వ మండల మహాసభలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బర్రె రాజు జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళ్లు అర్పించిన తర్వాత జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాలకులు మారుతున్నారే తప్పా చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగదేవి సైదులు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు తడక మోహన్, లక్ష్మీపతి, బోదాసు నరేష్, తిగుళ్ల శ్రీనివాస్, ప్రకాష్, మనోజ్, శ్రావణ్, వరుణ్, నగేష్, కిషోర్, మణికంఠ తదితరులున్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



పట్టణ కేంద్రంలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పోచంపల్లి పట్టణ సిపిఎం కార్యాలయంలో పట్టణ పాతబస్తీ ఏరియా సిపిఎం శాఖ సమావేశం పోన్నమోని కృష్ణ అధ్యక్షతన జరగగ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి పట్టణానికి అనేక సంవత్సరాలుగా ఉపాధి కోసం వివిధ ప్రాంతాల నుంచి, రాష్ట్రాల నుంచి అనేకమంది పేదలు, చేనేత కార్మికులు, నిరుపేదలు పొట్ట చేత పట్టుకొని వలస వచ్చి ఈ ప్రాంతంలోని నివసిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. కానీ వారందరికీ నిలువ నీడ లేక, సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లల్లో ఉంటూ ఇండ్ల కిరాయిలు చెల్లించలేక, సరైన ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. గత 20 సంవత్సరాల నుండి ఆనాటి వైయస్సార్ ప్రభుత్వం ప్రభుత్వ అవసరాల పేరుతో పట్టణాలలో ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయొద్దని జీవో తీసుకురావడం వల్ల ఇప్పటివరకు ఎవరికీ కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో అనేకమంది ఇండ్లు లేక బాధపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరిని గుర్తించి ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. అదేవిధంగా విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో అందిస్తే అందరి బాధలు తొలుగుతాయని అన్నారు. కాంగ్రెస్ తమ ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన మాట ప్రకారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పట్టణ కేంద్రాల్లో కూడా ప్రారంభించి అందరికీ ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం సిపిఐ పార్టీకి రాజీనామా చేసి సిపిఎంలో చేరిన బైర్ జంగయ్య గౌడ్ , గునిగంటి నర్సింహ గౌడ్ , పెరమళ్ళ వీరన్నన్ , కంసాని యాదగిరి , మాచర్ల కృష్ణానందం, పోతగల్లా అనసూయ గార్లకు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఇంకా ఈకార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, సభ్యులు పుడుత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ

### -ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట,ప్రభాతవార్త :*



రేషన్‌కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజాపాలన వార్డు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12వేలు ఇవ్వబోతున్నామని, మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయని, ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం. ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని, మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

# ప్రభుత్వ పథకాల ఎంపిక ను పారదర్శకంగా నిర్వహించాలి

### సీపీఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను.

*మాడుగులపల్లి, జనవరి 23 ప్రభాత వార్త*

.ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా ప్రభుత్వ పథకాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహారించాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను డిమాండ్ చేశారు. గురువారం ఆగామోత్కూర్ గ్రామ సభ రసాభాసగా జరిగింది. ప్రభుత్వ పథకాల ఎంపికలో అర్హులైన పేదలను గుర్తించడంలో అధికారులు పారదర్శకంగా వ్యవహారించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వ అధికారులను నిలదీశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ చేయూత వంటి పథకాల మంజూరు విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహారించలేదని, అర్హులైన వారిని గ్రామసభల్లోనే ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కేవలం దరఖాస్తులను పరిశీలించడం మినహా లబ్ధిదారులను ఎంపిక చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేదకు న్యాయం జరిగే వరకు సీపీఎం పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బంటు రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



మున్సిపల్ కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం ప్రజ్ఞ హాస్పిటల్ లలిత్యం పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిఖరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తడక వెంకటేశం, సార బాలయ్య, అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు డబ్బికర్ సాయికుమార్, వేముల పాండు, కుడికాల రామ్ నరసింహ, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, వంగూరి రాజు, శెట్టి నాగరాజ్, మస్నం ప్రసాద్, కొండ భాస్కర్, చెరుకు ఆనంద్, వంగూరి పాండు,గునిగంటి వెంకటేష్ గౌడ్, నవీన్ కుమార్ గౌడ్ ,వంగూరి శేఖర్, కీర్తి సంజీవ, కీర్తి శేఖర్, సబ్బు గాని శంకర్ వంగూరి శ్రవణ్ మక్తల జగన్, చెక్క సాయి ప్రకాష్, వంగూరి సిద్దు, కుడి కాల శ్రీను ,గంగాధరి విజయ్ ,బుడిగే సాయి ,శెట్టి మణిశంకర్ ,శనిగారం చరణ్, శెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా కేంద్ర ప్రభుత్వం

### - కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రుత్వ వ్యవహార డైరెక్టర్ అశోక్ కుమార్ జైస్వాల

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా నిలుస్తుందని కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రుత్వ వ్యవహార డైరెక్టర్ అశోక్ కుమార్ జైస్వాల్ అన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలో చేనేతల కార్మికుల స్థితిగతులను వారి యొక్క పనితీరు ప్రత్యక్షంగా వీక్షించడం జరిగింది, అనంతరం చేనేత టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్ చేనేత కార్మికుల యొక్క ప్రధాన సమస్య ప్రింటెడ్ చీరలను అరికట్టి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని వినతిపత్రం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తడక రమేష్, ముస్కూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూల మాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గునిగంటి వెంకటేష్ గౌడ్, కీర్తి సంజీవ, వంగూరి శేఖర్, చెక్క సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల నిర్వహణ పారదర్శకంగా చేపట్టాలి

*త్రిపురారం.ప్రభాతవార్త:*

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి నటరాజ్ అన్నారు. గ్రామ సభల నిర్వహణలో బాగంగా గురువారం మండలంలోని పెద్దదేవలపల్లి లో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని సంక్షేమ పథకాల లబ్ధిదారుల అర్హుల,అనర్హుల జాబితాను పరిశీలించారు. జాబితా తయారీలో క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు వ్యవహారించారా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు సిబ్బంది క్షేత్రస్థాయిలో రూపొందించిన ముసాయిదా జాబితా అనుసరించి ప్రజా భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించే గ్రామసభల్లో అర్హులైనలబ్ధిదారుల గుర్తింపును సంక్షేమ పథకాల వారీగా చదివి వినిపించి గ్రామసభ ఆమోదం పొందాలన్నారు. గ్రామసభ నిర్మాణంలో అవలంబిస్తున్న విధానాలు దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లు తదితర అంశములపై ఆరా తీశారు. డేటా ఎంట్రీ పరిశీలన.... 21 నుండి 24 వరకు మండలంలోని 32 గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభ ల ఆయా పథకాలకు అర్హులైన గుర్తించిన లబ్ధిదారుల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆయా గ్రామాల బృంద నాయకుల ప్రత్యేక పర్యవేక్షణలో చేపట్టాలన్నారు. ర వినాయక్, పి ఆర్ ఏ ఈలు గార్లపాటి వెంకటరెడ్డి, బోడ మోహన్ గాంధీ,మండల వ్యవసాయ వివిధ శాఖల అధికారులతోపాటు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఆదాస్ శ్రీనివాస్, మాతంగి నవీన్, గంటే పంగు అవినాష్, ఎం.ఝాన్సీ, ఎన్. లక్ష్మీప్రసాద్, ఎం నాగరాజు, జల్లా ఉపేందర్, జి. విజయ, మాజీ ప్రజాప్రతినిదులు తదితరులున్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*భువనగిరి రూరల్ జనవరి 23 ప్రభాతవార్త*

:రైతులు సంతోషంగా ఉండాలనే సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు చైర్మన్ గా కునకుంట్ల రేఖ బాబురావు, డైరెక్టర్ల చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వ్యవసాయా శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాలకు సాగునీరు అందించి సశ్యశామలం చేయాలనె మహా సంకల్పంతో ముందుకెళుతున్న ఎమ్మెల్యేలు అనిల్ రెడ్డి, బిర్లా ఐలయ్య లు ఎమ్మెల్యేలుగా ఉండడంరైతుల అదృష్టమని అన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలను అభివృద్ధి చేసే భాద్యత నాది అని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం అది ఏళ్లలో చేయని రైతు రుణమాఫీని 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసే కార్యక్రమం సియం రేవంత్ రెడ్డి తన బుజాలపై వేసుకున్నారని,ఎన్ని కష్టాలు ఎదురైనా రైతన్నలను, నేతన్నలను మరవద్దని సియం అన్నారని గుర్తుచేసారు. విప్లవాత్మక నిర్ణయం తీసుకొని రైతు అమ్మిన వడ్లకు 3రోజుల్లో డబ్బులు కాతాల్లో జమ చేసామని గుర్తు చేశారు. జనవరి 26 వ తారీకున రైతు భరోసా ఎకరాకు 6వేలు రూపాయలు ఇస్తామని,గత ప్రభుత్వం 10సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ పాలనలో



అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. ప్రభుత్వం పోయిందని ప్రతీ కార్యక్రమానికి బిఆరెస్ పార్టీ నాయకులు అడ్డు పడుతున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని ఎద్దేవా చేశారు.టీఆరెస్ పార్టీ నాయకులకు తెలంగాణ సస్యశ్యామలం అవ్వడం ఇష్టం లేదని, మహిళలలు సంతోశంగా ఉండడం జీర్ణించి వేసుకోలేక అభివృద్ధికి అడ్డుపడుతున్నారని పదేళ్ల ప్రభుత్వంలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సభలలో మహిళలతో మాట్లాడుతుంటే దాన్ని తప్పుగా చిత్రీకరించి ఎమ్మెల్యేను నిలదీస్తున్నారని సోషల్ మీడియాలో పెట్టడం సిగ్గుచేటని, నియోజకవర్గంలో సాగునీటి కాలువలకు 500 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, పదేళ్లుగా పల్లెపాడు వద్ద ఆగి ఉన్న కాలువను పూర్తి భువనగిరి పెద్ద చెరువుని నింపుతామని రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన మార్కెట్ కమిటీ సభ్యులు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తి, ఆర్డీవో, జడ్పీ సీఈవో, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభల్లో అవే లొల్లులు

### అధికారులను నిలదీసిన ప్రజలుబీబీనగర్, పల్లెగూడెం

### గ్రామాల్లో అధికారులను ప్రశ్నించిన కాంగ్రెస్ శ్రేణులు

*బీబీనగర్ జనవరి 23, ప్రభాతవార్త:*

ప్రజా పాలన గ్రామసభల్లో మూడో రోజు కూడా అవే లొల్లులు, ప్రజలు అధికారులను నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. బీబీనగర్ మండల కేంద్రంలో పాటు కొండమడుగు, వెంకిర్యాల, పల్లెగూడెం, మహదేవపురం తదితర గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల ఎంపిక కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా వివరాలను వెల్లడించారు. దీంతో జాబితాలో లేని ప్రజలు ఒక్కసారిగా అధికారులతో వాగ్వివాదానికి దిగారు. బీబీనగర్, పల్లెగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులే అధికారులను నిలదీసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆయా గ్రామాల్లో లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాని వారితో పాటు ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు అధికారులను నిలదీశారు. బీబీనగర్ మండల కేంద్రంలో అధికారులను ప్రజల తోపాటు బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు మాత్రం కాస్త సైలెంట్ గా ఉండిపోయిన పరిస్థితి కనబడింది. అధికారులు ఈ పథకాలపై మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ అని తెలుపుతూ ఇప్పుడు కూడా దరఖాస్తులు ఇవ్వండి తీసుకుంటాం అని చెప్పడంతో ఒక్కసారిగా ప్రజలు ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలి అని ప్రశ్నించారు. ప్రజా పాలన దరఖాస్తుల రసీదులను పట్టుకుని అధికారులకు చూపిస్తూ ప్రశ్నించారు. కూలి పని చేసుకునే వారికి రేషన్



కార్డులు ఇవ్వకుండా బహుళ అంతస్తుల ఇల్లు ఉన్నవారికి, వ్యాపారస్తులకు, ఎకరాలకేకరాల భూములు ఉన్నవారికి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్ కార్డులు ఇస్తారని అధికారులను నిలదీశారు. రేషన్ కార్డులో తన భర్త పేరు లేదని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు తన భర్త పేరు రాలేదని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. మా భర్త పేరు రేషన్ కార్డులో లేదు అంటే చనిపోయినట్టేనా అని అన్నారు. మా బాధలు చెప్పుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాలకు పోతే గెంటివేస్తున్నారని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులను అడిగితే మాకు తెలవదు పై అధికారులను అడగండి అని సమాధానాలు చెప్పడం ఎంతవరకు సబవని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఇవి కేవలం దరఖాస్తులు మాత్రమే అని చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అయితే మేము ప్రజా పాలన దరఖాస్తులు చేసుకున్నాం కదా మా పేర్లు ఎందుకు చదవలేదు అని అధికారులను నిలదీశారు. ఇదిలా ఉండగా ఇక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కనీసం రేషన్ కార్డులు ఇతర పథకాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ఎక్కడ చూసిన ఇదే పరిస్థితి నెలకొంటుంది. ప్రజా పాలన గ్రామసభలు పోలీసుల పహారాలో కొనసాగడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*వలిగొండ జనవరి 23 ప్రభాతవార్త:*



నిరుపేదలకు ప్రభ్నుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందుతాయని, అందుకోసం జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని నా తాళ్ల గూడెం గ్రామంలో మూడో రోజు కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, మీరమ్మ ఇండ్లు వంటి నాలుగు కొత్త పథకాలు ప్రారంభించడంతో లబ్ధిదారుల ఎంపికకు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పేర్లు రానివారు గ్రామ సభల్లో కూడా నిరంతరం దరఖాస్తులు చేసుకోవచ్చని ఇది తుది జాబితా కాదని కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జాబితాలో పేర్లు లేకపోతే దరఖాస్తులు చేసుకోండి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాల్టీ పరిధిలోని 28 వ వార్డు లో జరిగిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26 నుండి అమలు చేయబోయే నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు లాంటి పథకాలకు లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ /వార్డు సభలు నిర్వహించటం జరుగుతుందని సభలో చదివిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.28 వ వార్డు లో గతంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు 461 మంది దరఖాస్తు చేసుకోగా 46 మందికి ఇండ్ల స్టలాలు ఉండగా , 415 మందికి ఇండ్ల స్టలాలు లేవని అలాగే రేషన్ కార్డుల గురించి 295 దరఖాస్తు లు రాగా అందులో ప్రజా పాలనలో 195, మీ సేవా ద్వారా 50, కలెక్టరేట్ ద్వారా 50 మొత్తం 295 దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.గురువారం నిర్వహించిన 28 వ వార్డు ప్రజాపాలన వార్డ్ సభలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు 113 కొత్త దరఖాస్తులు, రేషన్ కార్డులు కొరకు 123 దరఖాస్తులు వచ్చాయని పరిశీలిన తదుపరి అర్హులైన జాబితాను రూపొందించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అలాగే 28 వార్డు లో జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, అలాగే జాబితాలో పేరు లేకపోయినా వార్డ్ సభలో దరఖాస్తు చేసుకోవాలని తదుపరి క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన జాబితా ను జనవరి 26 నుండి విడుదల చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, 26వ వార్డ్ కౌన్సిలర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాలే భవిష్యత్తుకు పునాదిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట*

) విద్యార్థి భవిష్యత్ కి పదవ తరగతి ఫలితాలే పునాది అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.గురువారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లాలోని చివ్వేంల మండలం చందుపట్ల బి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలల్లోని స్టాఫ్ రూమును పరిశీలించారు.అనంతరం పాఠశాల లోని తరగతి గదులను సందర్శించారు. పదవ తరగతి గదిలో జరుగుతున్న తెలుగు క్లాస్ ని సందర్శించి విద్యార్థులతో కొత్త బాట అనే 4 వ పాఠాన్ని దివ్యశ్రీ, నవీన్ చేత చదివించారు. అనంతరం విద్యార్థులు రాసిన నోట్ పుస్తకాలను వారి చేతి. రాతను పరిశీలించి పరీక్షలలో హ్యాండ్ రైటింగ్ మంచిగా వ్రాసేలా చూసుకోవాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఇంకాముప్పై రోజులు మాత్రమే ఉన్నందున బాగా కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకి మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జరగకపోవటం పై ప్రధాన ఉపాధ్యాయుడు బి శ్రీనివాస్ ని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులలో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఆదేశించారు.తదుపరి స్టోర్ రూమ్ ని, మెను రిజిస్టర్, హాజరు పట్టికను పరిశీలించారు, పిల్లల కొరకు తయారుచేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తు విద్యార్థులతో ముచ్చటించారు. సోమ, బుధ, శుక్రవారం లలో గుడ్లు పెడుతున్నారా అని అలాగే మెను ప్రకారం రోజువారీ కూరలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.తదుపరి పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం సాదించాలని అందుకొరకు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ఏదైనా సబ్జెక్ట్ లో వెనుకబడి ఉంటే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయులు బి శ్రీనివాస్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

